

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ




వాల్మీకి జయంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
–అమరావతి,అక్టోబరు 7 (వార్తాప్రభ) :


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 194 | ది. 8-10-2025 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 194 | Date : 8-10-2025 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉంది

### –కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్



**ముంబై,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాదని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ ను ఉపయోగించి నేరగాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల గుర్తింపును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు. ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం '. బి ఆర్ కె', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం 'ఎమ్ ఎఫ్' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు. అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

## ఉచితాలు అలవాటు చేయొద్దు

### -ఏపీ ప్రభుత్వంపై వెంకయ్య ఘాటు వ్యాఖ్యలు



**నెల్లూరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలిగించడం వల్ల కలిగే ప్రయోజనం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉచితాలను అలవాటు చేయకూడదంటూ మాట్లాడారు. "ప్రభుత్వాలు విద్యా, వైద్యంపై ఖర్చు చేయాలి. అంతేకానీ ఉచితాలు అలవాటు చేయకూడదు. విద్య వల్ల పేదవాడు సంపన్నులయ్యే అవకాశాలు ఉన్నాయి. వైద్యం ప్రతి మనిషికి అవసరమైనది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని శ్వేత పత్రం రూపంలో ప్రజలకు తెలియపరచాలి. ఐదేళ్లలో అప్పులు ఎంత చేస్తున్నారు., ఎంత తిరిగి చెల్లిస్తున్నారు అన్నది ప్రకటించాలి. అసెంబ్లీలో బూతుల సాంప్రదాయానికి తెర వేయాలి. సభలో లేని వారి పట్ల అమర్యాదగా వ్యవహరించకూడదు. అటువంటి వ్యాఖ్యలు చేసే వారిని సస్పెండ్ చేయాలి. ఎమ్మెల్యేలకు, ఎంపీలకు సభలో ఎలా నడుచుకొవాలో ట్రైనింగ్ ఇవ్వాలి. పార్టీ ఫిరాయిస్తే చర్యలు తీసుకోవాలి. న్యాయస్థానాలు ప్రజా ప్రతినిధులపై కేసులను రెండు సంవత్సరాలలో తీర్పులు ప్రకటించాలి. కోర్టులు తక్కువైతే, జడ్జిలు తక్కువ సంఖ్యలో ఉంటే వెంటనే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని నెల్లూరులో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన వ్యాఖ్యలు చేశారు.

## స్వగ్రామం నారావారిపల్లెకు సీఎం చంద్రబాబు కుటుంబం

- నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైనం
- నటుడు నారా రోహిత్ చేతుల మీదుగా జరిగిన కార్యక్రమాలు
- స్మృతివనం వద్ద రామ్మూర్తినాయుడుకు నివాళులర్పించిన కుటుంబ సభ్యులు
- ఫొటోలను సోషల్ మీడియాలో పంచుకున్న మంత్రి నారా లోకేశ్





**చిత్తూరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తమ స్వగ్రామం నారావారిపల్లెను సందర్శించారు. కుటుంబపరమైన ఒక ముఖ్యమైన కార్యక్రమంలో పాల్గొనేందుకు వారు గ్రామానికి విచ్చేశారు. చంద్రబాబు సోదరుడు నారా రామ్మూర్తినాయుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు సంవత్సరీకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో పాటు ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. నారావారిపల్లెలోని వారి నివాసంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో రామ్మూర్తినాయుడు తనయుడు, నటుడు నారా రోహిత్ సంవత్సరీకం క్రతువు నిర్వహించారు. అనంతరం కుటుంబ సభ్యులందరూ కలిసి రామ్మూర్తినాయుడు స్మృతివనం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన స్మృతులను గుర్తుచేసుకుని పుష్పాంజలి అర్పించారు. ఈ కుటుంబ కార్యక్రమానికి సంబంధించిన పలు ఫొటోలను మంత్రి నారా లోకేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. చంద్రబాబు, లోకేశ్, భువనేశ్వరి, నారా రోహిత్‌తో పాటు ఇతర బంధువులు కూడా ఈ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జగన్ సంచలన నిర్ణయం, అక్కడే తేల్చుకుందాం..!!



**తాడేపల్లి,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కూటమి ప్రభుత్వం మాజీ సీఎం జగన్ లక్ష్యంగా కొత్త వ్యూహాలు అమలు చేస్తోంది. ఇదే సమయంలో జగన్ సైతం కౌంటర్ గా కూటమి ప్రభుత్వం పైన పోరుబాట ప్రారంభించారు. పార్టీ ముఖ్య నేతల సమావేశంలో జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇక.. జనంలోనే ఉంటూ పోరాటాలు చేయాలని డిసైడ్ అయ్యారు. ఇందు కోసం ఈ నెల 10వ తేదీ నుంచి కొత్త కార్యాచరణ ఖరారు చేసారు. తాను నిరసనల్లో పాల్గొంటానని మరోసారి స్పష్టం చేసారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ పార్టీ ముఖ్య నేతలతో భేటీ అయ్యారు. మెడికల్ కాలేజీల పై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరుబాట ఖరారు చేసారు. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని జగన్ నిర్దేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ కు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఈ నెల 10 నుంచి 22వ తేదీ వరకు రచ్చబండ కోసం ప్లాన్ చేసారు. కోటి సంతకాల సేకరణ కు నిర్ణయించింది. నియోజకవర్గం, జిల్లా స్థాయిలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని డిసైడ్ అయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో అక్టోబర్ 10 నుంచి 22 వరకు రచ్చబండ కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. అన్ని నియోజకవర్గాల్లో 28న నిరసన ర్యాలీలు చేపట్టనుంది. జిల్లా కేంద్రాలలో నవంబర్ 12న ధర్నాలు చేసేందుకు నిర్ణయించారు. తాను ఆ ధర్నాలో పాల్గొంటానని జగన్ ప్రకటించారు. ప్రతీ నియోజకవర్గం కేంద్రం నుంచి 50 వేల సంతకాలు సేకరణ చేయనున్నారు. నవంబర్ 26న పార్టీ నేతలు గవర్నర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వనున్నారు. ఇదే సమయంలో సీఎం చంద్రబాబు లక్ష్యంగా జగన్ కీలక వ్యాఖ్యలు చేసారు. చంద్రబాబు ప్రభుత్వం పైన ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చి దాదాపుగా రెండేళ్లు కావస్తుందని.. ప్రజలకు భ్రమలు తొలిగిపోయాయన్నారు. వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేయటంతో పాటుగా అరాచకం, అవినీతి కనిపిస్తున్నాయని విమర్శించారు. సీఎం చంద్రబాబుకు పాలన పైన ధ్యాస లేదని.. పూర్తిగా పాలన గాడి తప్పిందని ఆరోపించారు. సొంత ఆదాయం కోసమే ధ్యాస పెట్టారని మండిపడ్డారు. అవినీతి విచ్చలవిడిగా మారిందన్నారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన ఆదాయం తగ్గిందని చెప్పారు. చంద్రబాబు..ఆయన బినామీలు వారి జేబుల్లోకి ఆదాయాలు వెళ్తున్నాయని జగన్ విమర్శించారు. దోచుకో.. పంచుకో..తినుకో అన్నట్లుగా పరిస్థితి కనిపిస్తోందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మళ్లీ లిక్కర్ మాఫియా నడుస్తోందన్నారు. దీని కోసం ప్రభుత్వ దుకాణాలను మూసేసారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 5 లక్షల మంది విద్యార్థులు తగ్గిపోయారని చెప్పారు. తాను ఈ నెల 9న నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శిస్తానని జగన్ చెప్పుకొచ్చారు.


### పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కంచికచర్ల వసంత కాలనీకి చెందిన బత్తుల రామారావు కుమార్డు బత్తుల మహేష్ మోటారు బైక్ పై సెంటర్‌కు వస్తుండగా తన ఇండియన్ పాస్‌పోర్టు జారీ పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలుపగలరు.

ఇట్లు : బత్తుల మహేష్
వసంత కాలనీ, కంచికచర్ల. సెల్ : 9573806174


## పవన్ కల్యాణ్ సూచన మేరకు ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతతో ప్రభుత్వ నిర్ణయం
- కమిటీ ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ
- కమిటీలో కీలక శాఖల కమిషనర్లు, జిల్లా కలెక్టర్
- మత్స్యకార ప్రతినిధులకు కూడా కమిటీలో చోటు
- సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్



**అమరావతి,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం,

- 8లో

## ప్రత్యేక కమిషన్‌తో కులగణన

- బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం
- స్థానిక సంస్థల ఎన్నికల ముందు అమలు
- తెలంగాణ రాష్ట్రం తరహాలో అమలు
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- గవర్నరుకు రాజకీయ, బీసీ సంఘాల ప్రతినిధుల బృందం విజ్ఞప్తి



**విజయవాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** స్థానిక సంస్థల ఎన్నికలలో వెనుకబడిన తరగతులకు దామాషా రిజర్వేషన్ల అమలుకు ముందస్తుగా విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని రాష్ట్ర గవర్నరు అబ్దుల్ నజీర్‌కు విజ్ఞప్తి చేసినట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ వెల్లడించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల తరహాగా రాష్ట్రంలోను జనగణనలో కులగణన చేపట్టాలని, ఆ దిశగా స్థానిక సంస్థల్లో బీసీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించేలా కూటమి ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరామన్నారు. విజయవాడ రాజ్‌భవన్‌లో గవర్నరు అబ్దుల్ నజీర్‌కు రామకృష్ణ నేతృత్వంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణ మూర్తి, పార్టీ మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, పీసీసీ ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు, బీసీ సంఘాల నేతలు డాక్టర్ అలా వెంకటేశ్వర్లు, జి.యలమందరావు, కుమ్మర కృష్ణకుమార్, సమాజ్‌వాద్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, ఆర్జేడీ నాయకులు ఆర్ఎస్ యాదవ్ తదితరులతో కూడిన బృందం వినతిపత్రం అందజేసింది. విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాలను అనుసరించి బీసీలకు దామాషా రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కీలకమైన చర్యలు అమలయ్యే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణను వాయిదా వేయాలని అభ్యర్థించింది. అనంతరం రాజ్‌భవన్ ఎదుట వివిధ రాజకీయ, బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి విలేకరులతో రామకృష్ణ మాట్లాడారు. వెనుకబడిన తరగతుల సామాజిక–ఆర్థిక పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయడానికి, ఖచ్చితమైన ఆధారాల ఆధారిత విధాన ప్రణాళిక కోసం ఒక ప్రత్యేక కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించాలని ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థించామని వివరించారు. బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లను అమలు చేయడం చాలా అవసరమని, అంకితమైన బీసీ కమిషన్ ద్వారా కుల గణన నిర్వహించిన తర్వాత, వాస్తవ వెనుకబడిన తరగతుల జనాభాను ప్రతిబింబించే ఫలితాల ఆధారంగా, విద్య, ఉపాధి మరియు స్థానిక సంస్థలలో బీసీలకు దామాషా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉపాధిలలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను అమలు

- 2లో

## "సేవ్ జ్యూడిషరీ సేవ్ నేషన్" నినాదంతో మారుమోగిన బెజవాడ

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై అనాగరిక దాడిని ఖండిస్తూ న్యాయవాదుల నిరసన
- బెజవాడ కోర్టు బిల్డింగ్ లో నుంచి బీసెంట్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు న్యాయవాదుల భారీ ర్యాలీ







**విజయవాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** సుప్రీంకోర్టు ఫస్ట్ హాల్ నందు భారత దేశ ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్ బి ఆర గవాయ్ పై సోమవారం నాడు జరిగిన అనాగరిక దాడి చర్యను ఖండిస్తూ ది కృష్ణాజిల్లా బార్ ఫెడరేషన్ పిలుపుమేరకు బెజవాడ బార్ అధ్యక్షులు ఏకే భాషా ఆధ్వర్యంలో విజయవాడ నందు గల 40 కోర్టులలో న్యాయవాదులు విధులు బహిష్కరించి అత్యున్నత న్యాయస్థానంపై దాడి అంటే దేశం పైన దాడే అని నిరసించారు. తదనంతరం న్యాయవాదులందరూ నిరసనను ప్రదర్శిస్తూ కోర్టు బిల్డింగ్స్ నుండి బీసెంట్ రోడ్డు మీదగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీని కొనసాగించి అక్కడ "సేవ్ జ్యూడిషరీ సేవ్ నేషన్" అన్న నినాదాలతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా బెజవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏకే భాషా మాట్లాడుతూ భారతదేశ చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి గారిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఇది వ్యక్తిగత దాడి కాదని న్యాయస్థానాల మీద దాడి అంటే భారత రాజ్యాంగం పైనే దాడి అన్నారు. అత్యున్నత న్యాయస్థానంలోనే ఇలా జరిగితే సామాన్య న్యాయమూర్తికి, న్యాయవాదులకు ఇంకా రక్షణ ఎక్కడ ఉంటుందన్నారు. ఇటువంటి హీనమైన చర్యలను ఇకముందు జరగకుండా ప్రభుత్వమే తగు చర్యలు తీసుకోవాలని, దానికి ప్రధానమంత్రి మోడీ సత్వరమే చర్యలు చేపట్టాలని బి బి ఏ అధ్యక్షులు ఏకే భాషా డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో మహిళా న్యాయవాదులు పాల్గొని వారి నిరసనను తెలియ చేయడం విశేషం. న్యాయవాది నరహరశెట్టి జ్యోతి మాట్లాడుతూ భారతదేశ ప్రధాన న్యాయమూర్తికి రక్షణ కల్పించలేని ఈ ప్రభుత్వం సామాన్యమైన తన లాంటి మహిళా న్యాయవాదికి చట్టాన్ని కాపాడే ధైర్యం ఎలా ఇవ్వగలదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బీబీఏ నాయకులు మరియు ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్లు చలసాని అజయ్ కుమార్, సుంకర రాజేంద్రప్రసాద్ మాజీ అధ్యక్షులు మట్ట జయకర్, సంపర దుర్గా శ్రీనివాస్, మాజీ కార్యదర్శి రాజా మరియు గవర్నమెంట్ బా మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని వారి నిరసనను తెలియజేశారు. అక్కడ నుంచి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కు ఈ దాడి పై తగు చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేయాలని బెజవాడ భారత్ అధ్యక్షులు ఏకే భాషా వినతి పత్రాన్ని అందజేసారు.

**భారత సి.జె. జస్టిస్ బిఆర్ గవాయి గారి పై దాడి కి 7 వ అదనపు జిల్లా జడ్జి నిరసిస్తూ... విధుల నిర్వహణ..** సుప్రీంకోర్టులో భారత న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయి గారి పై జరిగిన దాడి భారతదేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా భావిస్తూ విజయవాడ ఏడవ అదనపు జిల్లా న్యాయమూర్తి బి అబ్రహం నిరసన వ్యక్తం చేస్తూ విధులు నిర్వర్తించారు. ఉదయం 10:30 నిమిషాలకు కోర్ట్ బెంచ్ మీదకు వచ్చిన గౌరవ న్యాయమూర్తి సాయంత్రం ఐదు గంటల వరకు కూడా కనీసం మధ్యాహ్నం భోజనం, విరామం తీసుకోకుండా కోర్టు ప్రొసీడింగ్స్ నిర్వహిస్తూ నిరసన తెలిపారు.

## ఘనంగా వాల్మీకి జయంతి కార్యక్రమం



**విస్సన్నపేట,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి హరికృష్ణ కుమార్ వాల్మీకి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సంస్కృత భాషకు ఆదికవిగా గుర్తింపు పొందిన వాల్మీకి మహర్షి సంస్కృతి సాహిత్యములో పేరు ఎన్నిక కలిగిన కవిగా గుర్తింపు పొందిన ఆయన రామాయణాన్ని రమ్య మనోహరంగా వ్రాశారన్నారు. ఆయన శ్లోకం అనే ప్రక్రియను కనుగొన్నారని చెప్పారు. ధర్మం న్యాయం సత్యం పట్ల అచంచలమైన విశ్వాసం చూపిన మహర్షి వాల్మీకి అని ఆయన ఆశయాలు ప్రజాసేవ మార్గానికి స్ఫూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు దాసరి మాధవరావు సిబ్బంది పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభం



**తిరువూరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** తిరువూరు రాష్ట్ర ప్రభుత్వం సిసి రోడ్ల నిర్మాణం కొరకు అభివృద్ధిని నిధుల మంజూరు చేయటంతో పట్టణంలో పలు వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనుల ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ కొలకపోగు నిర్మల ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు

## అల్లా తర్వాత మీరే మా దేవుడు అంటున్న ముస్లిం సోదరులు



**తిరువూరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణం సార్ మీరే రాత్రి మూడు గంటలకు లేకపోతే మా పరిస్థితి చాలా దారుణంగా ఉండేది మీరు సూపర్ సార్ మా నాన్నగారికి మా మిస్సెస్ కి మీరు చేసిన వైద్యం జీవితంలో మర్చిపోలేను సార్ సరియైన సమయానికి మీరు ఉన్నారు కాబట్టి మా కుటుంబ సభ్యులు సేఫ్గా ఉన్నారు మా అమ్మగారు ప్రత్యేకంగా మీకు ధన్యవాదాలు చెప్పమన్నారు మేము ప్రతిరోజు అల్లాను ప్రార్థిస్తాము మీ గురించి కూడా అల్లాని వేడుకుంటామని మీ వద్దకు వచ్చిన పేషెంట్లకు అన్ని టెస్టులు చేసి జబ్బు ఏదో కనిపెట్టి సరైన వైద్యం అందిస్తారు కాబట్టి దూర ప్రాంతానికి వెళ్లకుండా అతి తక్కువ ఖర్చుతో ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారు మా అదృష్టంగా భావిస్తున్నారు.

## జీఎస్టీ పై అవగాహన కల్పించిన ఎంపీడీవో చిన్న రాట్నాలు

**విస్సన్నపేట,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఎంపీడీవో చిన్న రాట్నాలు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటి పన్ను నీటి పన్ను గ్రంథాలయ పన్ను వంటి వాటిని మనం ప్రత్యక్షంగా వాటినికడతామని వస్తువు తయారీపై కట్టవలసిన పనులను కొనుగోలు సమయంలో పరోక్షంగా జీఎస్టీ రూపంలో ఆ వస్తువుని వినియోగించుకునే మనం కడతామని విద్యార్థులకు తెలియజేశారు. సంపూర్ణ సమాచారాన్ని మీకు తెలియజేయటం వలన ఇంటి వద్ద ఉండే తల్లిదండ్రులకు తెలియజేస్తారని ఆలోచనతో విద్యార్థులైన మీకు చెప్పడం జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ హెచ్ఎం రంగా శోభారాణి ప్రత్యక్ష పర్యవేక్షణలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ వ్యాసరచన పోటీ పరీక్షలను ఎంపీడీవో తోపాటు మండల విద్యాశాఖ అధికారి శంకరరావు పాల్గొన్నారు.

## జై గౌడ సేన కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులుగా బొర్రా మురళి గౌడ్



**కృత్తివెన్ను,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** జై గౌడ సేన జాతీయ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులుగా పడతడికి పంచాయతీ కి చెందిన బొర్రా మురళీకృష్ణ గౌడ్ నియమితులయ్యారు. జై గౌడ్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ మోర్ల ఏడుకొండలు గౌడ్ మంగళవారం ప్రకటనలు తెలిపారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ గౌడ్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## పంట నమోదు గడువు పెంపును ప్రతి రైతు వినియోగించుకోవాలి....



**కృత్తివెన్ను,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రంలో ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, ఇప్పటివరకు 98 శాతం పంటను నమోదు ప్రక్రియ పూర్తయిందని, చేయించుకోవలసిన వారు ఎవరైనా ఉంటే నెల ఆఖరి వరకు పొడిగించిన గడువులోపు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి మాధురి కిరణ్ తెలియజేశారు. అలాగే ఈ పంట నమోదు సంబంధించిన ఈ కేవైసీ ప్రక్రియ అన్ని రైతు సేవా కేంద్రములలో జరుగుతున్నది. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాల్సిందిగా మాధురి కిరణ్ తెలిపారు. ఈ క్రాపు బుకింగ్ మరియు ఈ కేవైసీ ప్రతి రైతు చేయించుకోవడం వలన అకాల వర్షాలు వచ్చినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ, పంటకు ఇన్సూరెన్స్ మరియు రైతులు దాన్యం కొనుగోలు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది ఆయన తెలియజేశారు.

## శ్రీ పైడమ్మ అమ్మవారి దేవస్థానం పాలకమండలి నియామకం



**పెడన,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** పట్టణంలో నే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ పైడమ్మ అమ్మవారి దేవస్థానం పాలకమండలి నియామకం జరిగింది. మంగళవారం నాడు ఆలయంలో సభ్యులంతా సమావేశం అయ్యారు. ఈ నెల 2వ తేదీన దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ఆదేశాల మేరకు పాలకమండలి సభ్యుల పరిచయం కార్యక్రమం శ్రీ పైడమ్మ అమ్మవారి దేవస్థానం నందు జరిగింది. దేవస్థాన ఫ్యామిలీ ఫౌండర్ మెంబర్ గా దాసు వాయునందనరావు సభ్యులుగా బొల్లా ఎల్లారమ్మ బొడ్డు ఆనందరావు కోమట్ల సాంబశివరావు చంద్రు వడ్డీకాసులు మామిడి సునీత ప్రత్తిపాటి జయకృష్ణ మల్లంపల్లి శ్రీనివాసరావు కోరుమిల్లి ఝాన్సీ సేనాపతి దుర్గాభవాని అసాధిగా దాసు శ్యామ్ లు నియమితులైనరని మరో సభ్యుడుగా శీలం నాగ సత్యనారాయణ నియమిక ఉత్తర్వులు మరో రెండు రోజుల్లో రానున్నట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు. ఈ సందర్భంగా పాలకమండలి ఏర్పాటుకి కృషి చేసిన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు కి కమిటీ సభ్యులు ప్రత్యేక కృత్జతలు తెలిపారు కాగా పాలకమండలి సభ్యులుగా నియమితులైన వారిని ఆలయ కార్యనిర్వహణాధికారి గోవాడ వెంకటకృష్ణ రావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య చందన నారాయణరావు కౌన్సిలర్ మట్టా శివ పావని తదితరులు అభినందించారు.

## ప్రకృతి పరిరక్షణకు విద్యార్థుల చైతన్యం అవసరం జిల్లా అటవీశాఖ అధికారి - ఎన్. రామచంద్రరావు

–పోటీలో 84 పాఠశాలల నుంచి 628 మంది విద్యార్థులు





**కాకినాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** జాతీయ వన్యప్రాణి వారోత్సవం – 2025 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ కాకినాడ జిల్లా ఆధ్వర్యంలో వివేకానంద పార్కులో గల శాఖా గ్రంథాలయము నందు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ వో)ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ వన్యప్రాణులు ప్రకృతి సమతౌల్యానికి జీవం పోసే భాగాలు అని, వాటిని కాపాడకపోతే మన భవిష్యత్తు సురక్షితం కాదని అన్నారు.పాఠశాల స్థాయిలోనే పర్యావరణం పట్ల చైతన్యం పెంచడం అత్యవసరమని,ప్రతి విద్యార్థి ఒక చెట్టు నాటడం,ఒక ప్రాణిని కాపాడే మనసు కలిగి ఉండడం అవసరమని సూచించారు. విద్యార్థులలో పర్యావరణ పరిరక్షణపై ఆసక్తి పెరగడం హర్షణీయమని పేర్కొన్నారు. కొరింగా వన్యప్రాణి అభయారణ్య ఫారెస్టు రేంజర్ ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్ మాట్లాడుతూ అటవీ సంపద కేవలం ప్రభుత్వ సొత్తు కాదు, ప్రజల ఆస్తి. వన్య ప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ నేషనల్ గ్రీన్ కోర్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ అవగాహన కార్యక్రమాలు పాఠశాలల్లో నిరంతరం కొనసాగాలని, విద్యార్థుల ప్రతిభ ఎంతో ప్రశంసనీయం అని తెలిపారు.శాఖా గ్రంథాలయ పరిపాలనాధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలే కాకుండా పర్యావరణ చైతన్య వేదికలుగా మారాలని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం,వ్యాసరచన పోటీలలో జిల్లాలోని 84 పాఠశాలలు,కళాశాలల నుంచి 628 మంది విద్యార్థులు పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమంలో అటవీ అధికారులు ఎం.నాగార్జున , వీరభద్రరావు,సిద్దార్థ ఉపాధ్యాయులు ఎస్. చలపతి,వి.శ్రీనివాస్, విద్యార్థులు, తల్లితండ్రులు, పర్యావరణ ప్రేమికులు పాల్గొన్నారు.

## బాపులపాడు హైస్కూల్ లో ఘనంగా ప్రారంభమైన మండలస్థాయి స్కూల్ గేమ్స్





**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మంగళవారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభమయ్యాయి. అలాగే సెలెక్షన్స్ ను కబాడీ, వాలీ బాల్, ఖో ఖో, షటిల్ బాడ్మింటన్, చెస్, యోగ మరియు అథ్లెటిక్స్ నందు పోటీలు నిర్వహించి మండల స్థాయిలో ఉత్తమ జట్లను ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తెవి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రాంబాలా సింగ్ , జెడ్ పి టి సి సభ్యురాలు కొమరవల్లి గంగా భవాని, ఎం పి పి యర్రగొర్ల నగేష్ పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ సుంకర సుభాష్ చంద్ర బోస్ ,శ్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్య ప్రసాద్, మండల తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ దయాల రాజేశ్వరరావు , రిటైర్డ్ వ్యాయామోపాధ్యాయులు అక్కినేని రాఘవేంద్ర రావు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ యడవల్లి శ్రీనివాస్,మండల స్పోర్ట్స్ కోఆర్డినేటర్ బలె రామ చంద్రుడు,గుత్తా కృష్ణ కుమారి,పామర్తి వెంకటేశ్వరరావు, ప్రభాకర రావు, నాగ సుబ్బారావు, వెంకటేశ్వరరావు,రామారావు, మహబూబ, రాజేశ్వరి ,భాగ్యరాజు,బల రామ్, శ్రీనివాస్, ప్రవీణ్, ఖన్నా, స్వామి, మరియు బాపులపాడు మండలం లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉన్నత పాఠశాలల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## బి.సి., ఇ.బి.సి, కాపులకు రుణాలు మంజూరు కానీ విషయము పై విచారణ



**తోట్లవల్లూరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** యూఎఫ్ ఆర్ టీ ఐ ఆధ్వర్యంలో 29/09/25 న కృష్ణాజిల్లా కలెక్టర్ కు పి జీ ఆర్ ఎస్ లో బీసి లకు, ఇబిసి లకు, కాపులకు రుణాలు మంజూరు కానీ విషయమై యూఎఫ్ ఆర్ టీ ఐ చేసిన ఫిర్యాదు మేరకు బీసి కార్పొరేషన్ కార్యాలయ అధికారి సమ్మెట నాగ వెంకట ప్రసాద్ మంగళ వారం ఊయ్యూరు లో విచారణ జరిపారు.2024 లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రత్యేక జీ. ఓ.ను విడుదల చెయ్యటం జరిగింది. బిసి కార్పొరేషన్ ద్వారా రాష్ట్రము లో బిసి, ఇబిసి, కాపుల రుణాల మంజూరు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది వందల తొంబై ఆరు కోట్ల డెబ్భై తొమ్మిది లక్షల రూపాయలు ను, ఉమ్మడి కృష్ణా జిల్లా కు 117,65 కోట్లు కేటాయించటం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది, ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా ఓ బి ఎమ్మెస్ స్ ద్వారా, ఆన్లైన్ ద్వారా ఒక్కొక్క అర్జీదారుడు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కోసం మరియు అప్లికేషన్ అప్లై చెయ్యటం కోసం 500/– రూపాయల నుంచి 1000/–వరకు ఖర్చు చేసి అర్జీలు పెట్టుకోవటం జరిగింది. మార్చి నెలలో ఎంపిడిఓ ,మునిసిపల్ కార్యాలయాల ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి, లబ్ధిదారులను కూడా ఎంపిక చేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చి 9 నెలలు గడుస్తున్నా, నిధులు విడుదల చెయ్యకపోవటం కారణం గా రాష్ట్రములో గాని, జిల్లాలో గాని ఏ ఒక్క యూనిట్ కి రుణం మంజూరు కాలేదు. బిసిలు, కాపుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూన్న రాష్ట్ర ప్రభుత్వం, కృష్ణాజిల్లా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక కాబడిన లబ్ధి దారులకు గత సంవత్సరం విడుదల కానీ రుణాలను మంజూరు చేసి, 50% రాయితీ నిధులు ఈ సంవత్సరంలో అయినా విడుదల చేసి, బిసి, ఇబిసి, కాపుల సంక్షేమానికి,కృషి చెయ్యాలని యూఎఫ్ ఆర్ టీ ఐ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ లను కోరారు. ఈ విచారణ లో యూఎఫ్ ఆర్ టి ఐ రాష్ట్ర కో–కన్వీనర్ జంపాన శ్రీనివాస గౌడ్, కోస్తా జిల్లాల కన్వీనర్ బేతపూడి జోగేశ్వరరావు, కృష్ణాజిల్లా కన్వీనర్ బయవరపు దుర్గాప్రసాద్, తోట్లవల్లూరు మండల కన్వీనర్ మరీదు. సాంబశివరావు, ఉయ్యూరు మండల కన్వీనర్. బొల్లా శివ పార్వతి పాల్గొన్నారు.

## ప్రత్యేక కమిషన్‌తో కులగణన

(మొదటి పేజీ తరువాయి)



చేయడానికిగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నమూనాను గవర్నరు దృష్టికి తీసుకెళ్లామన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ, రాజ్యాంగ ఆమోదాలు ఎదురుచూస్తున్నప్పటికీ, అడ్డంకులు కొనసాగుతున్నప్పటికీ, బీసీలను రక్షించడానికి రాష్ట్ర స్థాయిలో నిర్ణయాత్మక కార్యనిర్వాహక చర్య సాధ్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ప్రదర్శించిందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లోని స్థానిక సంస్థల ప్రస్తుత పదవీకాలం ఏప్రిల్ 2025 వరకు పొడిగించారని, రాష్ట్ర ఎన్నికల సంఘం ద్వారా, ప్రభుత్వం షెడ్యూల్‌ను ముందుకు తీసుకెళ్లడానికి సన్నాహాలు చేస్తోందన్నారు. 2026 జనవరిలో ఎన్నికలు నిర్వహించాలని, ఈ సందర్భంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ముందు, పెండింగ్‌లో ఉన్న అన్ని అడ్డంకులను మొదటి కుల జనాభా గణన ద్వారా పరిష్కరించాలని, దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కోరగా, ఆయా అంశాలపై గవర్నరు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కేశన శంకరరావు మాట్లాడుతూ, కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లులను పరిష్కరించే దిశగా కృషి చేయాలని, ఈ కీలకమైన సమస్యలను పరిష్కరించకుండా ఎన్నికలను ముందుకు తీసుకెళ్లడం వల్ల రాష్ట్రంలోని బీసీ జనాభాలో దాదాపు 56 శాతం మందికి సామాజిక న్యాయం కొరవడుతుందని గవర్నరు దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర అంశాలలో కుల గణనను నిర్వహించడానికిగాను రాష్ట్ర కుల గణన కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరామన్నారు.

## సీజెఐ జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఖండించిన న్యాయవాదులు



**తిరువూరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచన (అ. ఆ )ఫౌండేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాదులు కొత్తపల్లి ఆనంద స్వరూప్, అఖిలభారత న్యాయవాదుల సంఘం (AILU) జిల్లా కార్యదర్శి మేకల నాగేంద్ర ప్రసాద్.భారతదేశ సర్వోన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై జరిగిన దాడి ప్రయత్నం న్యాయవ్యవస్థపై భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా అభివర్ణించారు. రాజ్యాంగాన్ని రక్షించడంలోనూ, నిర్దేశించిన మౌలిక సూత్రాల్లో ఒకటైన భౌతిక తత్వాన్ని రక్షించడంలోనూ ఆయన ముఖ్య పాత్ర పోషిస్తున్నార న్నారు. రాజ్యాంగం కంటే సనాతన ధర్మమే గొప్పదని ప్రచారం చేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టి,మత విభజనను, మత విద్వేషాన్ని రేపుతున్న సంస్థలు, పాలకుల తీరువల్లే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని, ఇది వ్యక్తిపై దాడి కాదని, న్యాయవ్యవస్థ పై దాడి అని కొత్తపల్లి ఆనంద స్వరూప్, మేకల నాగేంద్రప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు. నాగరిక ప్రజాస్వామిక సమాజంలో అలాంటి చర్యలకు ఆస్కారం లేదని అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ (అ.ఆ) మరియు అఖిల భారత న్యాయవాదుల సంఘం తీవ్రంగా ఖండిస్తుంది. దాడి చేసిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రధాన న్యాయమూర్తి బి ర్ గవాయ్ కు రక్షణ మరింత పెంచాలని న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాపాడాలని అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్(అ. ఆ )మరియు అఖిలభారత న్యాయవాదుల సంఘం (AILU) తరపున భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు కొత్తపల్లి ఆనంద స్వరూప్, మేకల నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు, తిరువూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి మేకల రవి, మాజీ అధ్యక్షులు మర్సకట్ల కుమార్, సిహెచ్ రాజేంద్ర బాబు, మాలావత్ రాము, షేక్ సుభాని, కనపర్తి రాంబాబు, పినపాటి నరసయ్య,రావూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన లయన్స్ క్లబ్




**విస్సన్నపేట,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజన్ కేర్ కార్యక్రమంలో భాగంగా మండలంలో పలు హైస్కూలలో కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. నరసాపురం కొండపర్వ గురుకుల పాఠశాల, వేమిరెడ్డిపల్లి పుట్రెల విస్సన్నపేట హైస్కూల్ లలో డిస్టిక్ చైర్పర్సన్ చైల్డ్ విజన్ కేర్ లయన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు స్పాన్సర్ షిప్ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు జరిపి విసన్నపేట 526 మందికి పరీక్షలు జరిపి 53 మందికి, నరసాపురం 120 మందికి పరీక్ష జరిపి 13 మందికి కొండ పర్వ ఎస్టి గురుకుల పాఠశాలలో 463 మందికి పరీక్షించి అవసరమైన 20 మందికి మిగిలిన పాఠశాలలో కూడా ఉచిత కళ్ళజోళ్ళు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, క్లబ్బు అధ్యక్షురాలు రాయల అరుణ్ కుమారి, కార్యదర్శి టి జగన్మోహన్ రెడ్డి,లయన్ జె రంగారెడ్డి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సిజెడబ్ల్యూకే బాబు, క్యాంపు చైర్మన్ లయన్ డాక్టర్ వీర్ల కిరణ్, లయన్ జువ్వ అప్పారావు, లయన్ లలిత( కె ) రామకృష్ణ హై స్కూల్ హెచ్ఎం ఆర్ శోభారాణి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించండి



**కృత్తివెన్ను,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** విజయవాడ ధర్నా చౌక్ నందు ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడుతున్న కొప్పినీడి సూర్య ప్రకాష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది ఉపాధ్యాయులు తరలి వచ్చారని,వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే 30 శాతం ఐ ఆర్ ప్రకటించి,పి ఆర్ సి కమిషన్ ఏర్పాటు చేసి , సి పి ఎస్ రద్దు చేయాలని,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని,ఉపాధ్యాయులకు బోధన తప్ప ఏ ఇతర బోధనేతర పనులు లేకుండా చూడాలని ఆయన కోరారు. ఈ ధర్నా కార్య క్రమంలో బొర్రా వీరాస్వామి, ఉండి పురుషోత్తం,సానా రామకృష్ణ, సైకం ఆదినారాయణ, వీరంకి శ్రీనివాసరావు, రాజులపాటి పట్టాభి,పొన్నాల నాగరాజు , కృతివెన్ను మండల మహిళా ఉపాధ్యాయినిలు అధికంగా పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవస్థానం కు విరాళం అందించిన పోట్ల వేంకటేశ్వరస్వామి, గీత



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు నియోజక వర్గం మర్రిబంధం గ్రామానికి చెందిన పోట్ల వేంకటేశ్వరస్వామి, గీత హనుమాన్ జంక్షన్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం కు 54,000 /– వేల రూపాయలు ఈఓ పితాని తారకేశ్వరరావు కు అందజేశారు. ఏలూరు జిల్లా నూజివీడు నియోజక వర్గం మర్రిబంధం గ్రామానికి చెందిన భక్తులు స్వామి వారి దయవల్ల తమ కోరికలు నెరవేరటం తో పోట్ల వేంకటేశ్వరస్వామి, గీత, సాయిశ్రీ, వనజ పేరుమీద అందించిన ఈ 54,000/– వేల రూపాయలు ఫిక్స్ డ్ చేయవలసిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా దాతలను ఈఓ పితాని తారకేస్వరరావు, అర్చకులు శృంగారం రామానుజాచార్యులు దేవాలయ సాంప్రదాయం ప్రకారం దాతలను సన్మానించారు.

## నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమమే నా లక్ష్యం- మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7, (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద మంగళవారం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఉపాధి కల్పన వంటి వాటిపై ఇంచార్జి మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించారాని తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తెలంగాణ రాష్ట్ర ప్రజల శ్రేయస్సే రాష్ట్రా ముఖ్యమంత్రి దృఢ సంకల్పం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా

**: రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు**



**దుండిగల్, అక్టోబర్ 7, (వార్తాప్రభ)** : దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోనీ గాగిలాపూర్ గ్రామస్థులు రాష్ట్ర కాంగ్రెస్ యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని గాగిలాపూర్ గ్రామస్థులకు భరోసా ఇచ్చారు.

## నిరుపేదలకు సేవ చేయాలని సంకల్పంతో "సత్యం చారిటబుల్ ట్రస్ట్" అనాధ శరణాలయం, వృద్ధాశ్రమం ప్రారంభం

**సామాజిక సేవ కార్యక్రమాల కోసం తన వంతు కృషి చేస్తా: ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ**



**కూకట్ పల్లి, అక్టోబర్7(వార్తాప్రభ):** నిరుపేదలకు అనాధలకు సేవ చేయాలని సంకల్పంతో సత్యం చారిటబుల్ ట్రస్ట్ స్థాపించినట్లు నిర్వాహకులు సత్యనారాయణ పేర్కొన్నారు. సామాజిక సేవ చేయాలన్న సంకల్పంతో తలపెట్టిన సత్యం చారిటబుల్ ట్రస్ట్ తరఫున అనాధ శరణాలయం, వృద్ధాశ్రమాన్ని నిర్వాహకులు సత్యం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ ప్రారంభించారు. పటాన్ చెరువు సమీపంలోని బీరంగూడా కి దగ్గరలో భవానిపురం అమీన్పూర్ లో ఆశ్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ మనిషికి మనిషికి తోడు, మనిషికి మనిషికి ధైర్యం, మనిషికి మనిషికి సహాయం చేసుకునే అలవాటు దీని ద్వారా మన సమాజానికి, తద్వారా ప్రపంచానికి చూపించాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నానని పేర్కొన్నారు. తాను స్వచ్ఛందంగా చేపట్టిన ఈ సేవలో ప్రతి ఒక్కరు కూడా పాలుపంచుకోవాలనీ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ తో పాటు నిర్వాహకులు అరవింద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత ప్రధాన న్యాయమూర్తి గవాయి పై దాడికి జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం నిరసన.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం లీగల్=. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్ పిలుపు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అధ్యక్షతన కోర్టు ఆవరణంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు . ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ దికొండ రవికుమార్ ట్రెజరర్ లగడపాటి సురేష్, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ వాసం రమేష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నిమ్మల మల్లికార్జున్ ,వైస్ ప్రెసిడెంట్ లు మీనా కుమారి, ప్రమీల, ఇ.కృష్ణకుమారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ, జాయింట్ సెక్రెటరీలు హెచ,సత్యనారాయణ,బి .మారీశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ఏం స్వామినాథం, లేడీ రిప్రజెంటిటివ్ ఏం.యాద రమణ స్పోర్ట్స్ సెక్రటరీ సిద్దార్థ శంకర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు



## వంద అడుగుల డొంకదారిని నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

**తాసిల్దార్ కి ఫిర్యాదు**



**భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, కార్పొరేషన్ పరిధిలోని ధనవంత్రి కాలేజ్ ఎదురుగా ఉన్న నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి వంద అడుగుల డొంక దారిను ఆక్రమించిన వ్యక్తులపై చర్య తీసుకోవాలని స్థానిక రైతులు పలు పార్టీ నాయకులు సుజాతనగర్ మండలం తాసిల్దార్ వనం, కృష్ణ ప్రసాద్ కీ వినతి పత్రం ఇచ్చి ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య మాట్లాడుతూ సింగభూపాలెం ప్రాజెక్టు నిర్మించే క్రమంలో ప్రభుత్వం వంద అడుగుల డొంక దారిని గతంలో అధికారులు తీశారని అన్నారు కొంతమంది మార్చి డొంక దారి లేకుండా వ్యవసాయ భూమిగా మార్చారని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని ఆ భూమిని కాపాడాలని అన్నారు సుజాతనగర్ రెవెన్యూ పరిధి గల ధన్వంతరి కాలేజ్ ఎదురుగా నాలుగు ఎకరాల పది గుంటల ప్రభుత్వ భూమిని ఆక్రమించి గత అనేక సంవత్సరాలుగా అనుభవిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సుజాతనగర్ మండలంలో అర్హులైన అయినటువంటి పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంచాలని స్థానిక తాసిల్దార్ ని తెలిపామని అన్నారు ఈ కార్యక్రమంలో మల్లెల ప్రసాద్ బాబు వేములపల్లి వెంకటరావు వేములపల్లి పని కుమార్ కొండే కృష్ణ తుంపూరు వీరభద్రం మామిడాల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

## గుడి ఒకటే ముత్యాలమ్మ విగ్రహాలు రెండు?

- వింత ఆచారంతో భయాందోళనలో ప్రజలు?
- పూజారులతో ప్రతిష్ఠించిన విగ్రహం ఒక్కటే?
- మరో విగ్రహం పెట్టింది ఎవరు?



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, కేశవాపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి భక్తులు ప్రతి ఏట ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తారు గత కొంత కాలం నుంచి ఆ ముత్యాలమ్మ గుడి లో రెండు విగ్రహాలు ఉండడంతో కొందరు వింత ఆచారంతో ప్రవర్తిస్తున్నారు అంటూ భయాందోళనలో గురవుతున్న ప్రజలు ఏ అమ్మవారికి పూజలు చేసుకోవాలి అంటున్న భక్తుల్లో ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపుతుంది ముత్యాలమ్మ గుడిలో ఒక్కరే దేవత ఉంటుంది కదా రెండు విగ్రహాలు ఉండటం ఏంటని అసలు ఆ గుడిలో ఏం జరుగుతుంది అనే ప్రశ్న గానే ఉంది మరో విగ్రహం పెట్టింది ఎవరు ఎందుకిలా చేస్తున్నారు అంటున్న ఊరు పెద్దలు అంటున్నారు ఆ ముత్యాలమ్మ గుడిలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరుపై పరిష్కారం చేయలేని ఊరి పెద్దలపై మరికొందరు మండిపడుతున్నారు ఈ తంతు ఇలానే సాగితే ఈ ఊరికి అరిష్టం జరిగితే అది ఎవరి బాధ్యులు అంటున్న మరికొందరు అక్కడ ప్రతిష్ఠించిన విగ్రహం ఒకటేనని ముత్యాలమ్మ జరుగుతున్న సంఘటనపై ఊరి పెద్దమనుషులు స్థానికులతో కలిసి పరిశీలించి వింతగా సృష్టిస్తున్న వారి వ్యవహార శైలిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముత్యాలమ్మకి పూజా కార్యక్రమాలు నిర్వహించుకునేల చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు

## రామాయణ గ్రంథ సృష్టికర్త వాల్మీకి మహర్షి!!

- మానవతా విలువలను రామాయణం బోధిస్తుంది
- మంచి మనసుతో మహానుభావులుగా ఎదగగలం
- సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డీ.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 7 (వార్తాప్రభ ప్రతినిధి)** పరమ పవిత్రమైన రామాయణాన్ని ప్రపంచానికి వరంగా అందించడంతో పాటు సామరస్యం, ప్రేమ, త్యాగం, అభివృద్ధి ఆధారిత పాలనను ప్రపంచ వ్యాప్తంగా చాటుతూ అందరి అభిమానాన్ని మహర్షి వాల్మీకి చూరగొన్నారని సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం జీఎం కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు జీఎం లలిత్ కుమార్. అనంతరం ఆయన మాట్లాడుతూ...... మహర్షి వాల్మీకి తొలుత దొంగగా జీవనం సాగించినప్పటికీ, తన గురువు బోధనల ద్వారా ప్రేరణ పొంది, పశ్చాత్తాపంతో సద్గుణ మార్గం వైపు మళ్లారు. ఆత్మశోధన ద్వారా మహానుభావుడిగా మారి, మనందరికీ ఆదర్శప్రాయమైన రామాయణం అనే గ్రంథాన్ని రచించారని అన్నారు. మన మనసు మారితే ఎవరైనా మహానుభావులుగా ఎదగగలరని తెలిపారు. ఆయన చూపిన సత్యం, ధర్మం, నీతి మార్గాల్లో నడుచుకుంటూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు చంద్రశేఖర్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, క్రాంతి, రామ్మోహన్, మోహన్ రావు, హనుమంతరావు, శ్రవణ్ కుమార్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను అందుకోవాలి.

***ఎంపీడీవో గా ఎంపికైన హేమంత్ ను అభినందించిన శాసనసభ్యులు గాంధీ***



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 7 (వార్తాప్రభ):**పిన్న వయసులోనే ఏనుగు కుంభ స్థలాన్ని కొట్టడమంటే ఇదే. మన రాష్ట్రంలో అత్యున్నత స్థాయి పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీజీపియస్సి) వారు ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఎంపీడీవో ఉద్యోగం కు ఎంపికైన మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృ శ్రీ నగర్ కాలనీ కి చెందిన వి.ఎం హేమంత్ ని శాలువతో సత్కరించి ,పుష్పగుచ్ఛం అందచేసి పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే గ్రూప్ 1 ఉద్యోగానికి ఎంపికైన హేమంత్ ను ప్రత్యేకంగా అభినందిస్తున్నా అన్నారు. గ్రూప్1 సాధించడం చాలా గొప్ప విషయం అని,ఎంతో మంది కి కలల ఉద్యోగం అని, రాష్ట్రంలోనే అత్యున్నత స్థాయి ఉద్యోగం అని,ఎంతో మందికి హేమంత్ స్ఫూర్తిదాయకంగా నిలిచారని,నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పిఏసీ చైర్మన్ గాంధీ కొనియాడారు. జీవితంలో గొప్పగా రాణించాలంటే ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని అటువైపుగా అడుగులు వేయాలని,సడలని పట్టుదల, మంచి క్రమశిక్షణ,సాధించాలనే తపన,కఠోర శ్రమ తో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అనడానికి హేమంత్ నిదర్శనం అని, భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించలని,నిరుపేదలకు అండగా నిలిచి వారి అభ్యున్నతికి పాటు పడేలా విధినిర్వహణలో ముందుకు సాగాలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియ చేశారు. ప్రజలకు మరింత సేవా చేసే గొప్ప అవకాశం లభించిందని,విద్యార్థులు బాగా చదివి వారు ఎంచుకున్న రంగాలలో ఉన్నత స్థితి సాదించాలని,తల్లిదండ్రులకు, సమాజం కు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చి దేశం గర్వించేలా పాటుపడలని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు. తల్లిదండ్రులు వారి పిల్లల అభిరుచికి తగ్గట్టు చదివించాలని,ఆదిశగా అడుగులు వేసి వారి బంగారు జీవితానికి బాటలు వేయాలని, వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హేమంత్ తండ్రి శ్రీ కోటేశ్వరరావు, మరియు కావూరి అనిల్ కుమార్,సైదేశ్వర్ రావు, వాసు,కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ప్రజల మీద ప్రేమ కాదు, అది ఎన్నికల ఎత్తుగడ...

**కాంగ్రెస్ నేత ఎం.యుగంధర్ రెడ్డి**



**కూకట్ పల్లి,అక్టోబర్ 7(వార్తాప్రభ):**ఫిరోజ్ గూడా కమాన్ నిర్మాణంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర నిర్లక్ష్యం కావాలనే చేసి తాను అనుకున్న పథకం ప్రకారమే తాజాగా కమాన్ నిర్మాణం పూర్తి చేశాడని,ఇది కేవలం త్వరలో జరగబోయే కార్పొరేటర్ ఎన్నికలకు సంబంధించిన ఎత్తుగడలే తప్ప ప్రజల మీద ఆయనకు నిజమైన ప్రేమ లేదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ నిధులు వెచ్చించి నిర్మించినట్లయితే నిధులు రావడంలో ఆలస్యం జరుగుతుందనీ కానీ ఎమ్మెల్యే తన జేబులో నుండి సొంతంగా డబ్బు ఖర్చుచేసి నిర్మాణం చేపట్టడంలో ఆలస్యం ఎందుకు జరిగిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే తలచుకుంటే కమాన్ నిర్మాణం వ్యయానికి సంబంధించి సదరు నిర్మాణదారుడికి ఒకే సారి డబ్బు చెల్లించగల సత్తా ఉందన్నారు. కానీ అలా చేయకుండా నిర్మాణంలో ఆలస్యం చేస్తే ప్రజలు సార్ కమాన్ నిర్మాణం ఏమైంది,జర చూడండి సార్ అని బ్రతిమిలాడుకునే పరిస్థితికి తీసుకెళ్లాడని తెలిపారు. స్థానిక ఫిరోజ్ గూడా నివాసితులు అందరికీ ఈ విషయం తెలుసునని అన్నారు. ఇది నిజమా కాదా, ఎమ్మెల్యే చెప్పాలి అని ప్రశ్నించారు. స్థానిక ప్రజలు గానీ, లేక ఇంకా వేరే ఏ ప్రజలైనా సరే ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే దగ్గర డబ్బులు లేవా? ఉన్నాయా? డబ్బులు లేక పోతే మరి ఎందుకు సొంత నిధులతో నిర్మిస్తానని మాట ఇచ్చావు,డబ్బులు ఉంటే మరి ఒకేసారి పేమెంట్ చేస్తే సరిపాయె, చకచకా పనులు పూర్తి అయి ఒక మూడు నెలల లోపాలనే కమాన్ నిర్మాణం పూర్తి అయి ఉండేది, ఇప్పుడు ఏకంగా రెండు సంవత్సరాలు ఎందుకు పట్టిందని యుగంధర్ రెడ్డి ప్రశ్నించారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## డిఎస్పీ సబ్బతి విష్ణుమూర్తి పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూలూరుపాడు,గుండెపోటుతో డిఎస్పీ విష్ణుమూర్తి మరణించారు జూలూరుపాడులోని వారి స్వగృహనికి వెళ్లిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.


## శ్రీశైలం భ్రమరాంబికా శ్రీ శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని దర్శించుకున్న కెకెఎం ట్రస్ట్ చైర్మన్



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7, (వార్తాప్రభ)** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ మంగళవారం శ్రీ శ్రీ మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కూన శ్రీనివాస్ గౌడ్ కు ఆలయ అర్చకులు వేద మంత్రాలు, ద్వానుల ద్వారా స్వామివారి ఆశీస్సులు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేన గుప్తా, శ్రీరాములు, నరసింహారెడ్డి, ఆర్ యాదగిరి, చౌడ శ్రీనివాస్, నాగిళ్ల శ్రీనివాస్, సురేష్, ఉలిపి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో మళ్లీ గులాబీ జెండా ఎగురాలి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 7, (వార్తాప్రభ)** : జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో అన్నా నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, బిఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ తో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి గోపీనాథ్ చేసిన సేవలను ప్రజలు స్మరించుకున్నారు. అదేవిధంగా మరోమారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలను నయవంచన చేసేందుకు ప్రచారం పేరుతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు "బాకీ కార్డు" చూపించి ఆరు గ్యారంటీల అమలుపై నిలదీయాలన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ..."అన్నా నగర్" బస్తీని నిలబెట్టింది గోపన్ననే..... సునితమ్మ గెలుపుతో జూబ్లీహిల్స్ లో మళ్లీ గులాబీ జెండా ఎగురాలన్నారు. 2023 శాసనసభ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, మరో మారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అభివృద్ధి జపం పటిస్తూ ప్రజలను నయవంచనకు గురి చేస్తుందని, కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలను ప్రజలు నమ్మవద్దని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండి సునితమ్మ గెలిపించుకున్నప్పుడే నియోజకవర్గం లోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాగంటి గోపీనాథ్ కుమారుడు మాగంటి వాత్సల్యనాథ్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు క్రిష్ణ మోహన్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్, వసంత రావు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి

**సిద్దిపేట అక్టోబర్ 07 (వార్తాప్రభ)** సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో కాన్ఫరెన్స్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే స్టేజ్- 1 లో 176 అర్ఓ, 176 ఏఆర్ఓ ల మరియు స్టేజ్ -2 లో 608 అర్ఓ లకు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి కే. హైమావతి ఆద్వర్యం లో నిర్వహించారు,

# ఎడిటోరియల్

## ఉత్తరాంధ్రాలో అతి పెద్ద ఆధ్యాత్మిక జాతర

విజయనగరంలో శ్రీ పైడితల్లి అమ్మ వారి జాతర మహోత్సవం ప్రతీ ఏటా ఆశ్వియుజ మాసంలో అత్యద్భుతంగా సాగుతుంది. ఉత్తరాంధ్రాలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక జాతరగా పేరు గడించింది. ఈ జాతరకు ఏకంగా రెండున్నర శతాబ్దాల చరిత్ర ఉంది. పైడితల్లి అమ్మ వారిని ఉత్తరాంధ్రా వాసులతో పాటు పొరుగు రాష్ట్రాలు అయినా ఒడిశా చత్తీస్ ఘడ్ నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి ఆరాధిస్తారు. రెండు రోజుల పాటు సాగే ఈ మహోత్సవం విజయనగరం వైభవానికి అచ్చమైన నిదర్శనం. విజయనగరంలో వెలసిన శ్రీ పైడితల్లి అమ్మ వారు ఆ ప్రాంతాన్ని పాలించిన పూసపాటి సంస్థానాధీశుల ఇలవేలుపుగా పేర్కొంటారు. 1758లో అమ్మ వారి ఆలయం తో పాటు ఉత్సవాలు కూడా మొదలయ్యాయని చరిత్ర చెబుతోంది. విజయనగరంలో స్థానిక మూడు లాంతర్ల వద్ద ఆలయం నిర్మించి పూసపాటి రాజులు అమ్మ వారికి తొలి పూజ చేశాక ఉత్సవాలు మొదలవుతాయి. ప్రతీ ఏటా విజయదశమి పండుగ వెళ్ళిన తరువాత మొదటి మంగళవారం అమ్మ వారి ఉత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తోంది. ఇక వెనక్కి చూస్తే 1757లో విజయదశం వెళ్ళిన మంగళవారం అమ్మ వారి విగ్రహాన్ని స్థానిక పెద్ద చెరువులో నుంచి బయ్టాటకు తీశారు. అలా తీసిన వారు పతివాడ అప్పలస్వామి అనే ఆయన. దాంతో పతివాడ వంశీకులే అమ్మ వారికి పూజారులుగా ఉంటూ వస్తున్నారు. ఇక ఆలయంలో పూజలు చేసే ఆ పూజరే సిరిమానోత్సవంలో సిరిమాను అధిరోహించి భక్తుల్ని ఆశీర్వదిస్తారు. ఇక చరిత్రలో చూస్తే పైడితల్లి అమ్మ వారు పూసపాటి పెద విజయరామ రాజు తోడబుట్టిన చెల్లెలు. ఆమె చిన్ననాటి నుంచి భక్తిగా ఉంటీ దేవీ ఉపాసనలు చేస్తూ వచ్చేవారు. అయితే ఆమె అన్న బొబ్బిలి రాజుల మీద యుద్ధం చేయడానికి పూనుకోవడంతో ఆ యుద్ధం ఆపించాలని అనేక ప్రయత్నాలు చేశారు. అయినా పెద విజయరామరాజు లెక్కచేయకుండా 1757లో బొబ్బిలి మీద యుద్ధం ప్రకటిస్తారు. ఆ యుద్ధంలో విజయరామరాజు గెలిచారు. అయితే తన అన్న ప్రాణాలకు ముప్పు ఉందని పైడితల్లికి కలలో అమ్మ వారు కనిపించి చెబుతారు. దాంతో ఆమె తన అన్నను రక్షించేందుకు కొందరు అనుచరులతో బొబ్బిలి బయలుదేరుతారు. కానీ మార్గమధ్యంలోనే ఆమె అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోతారు. ఆ మీదట తన ప్రతిమ పెద్దచెరువు పశ్చిమ భాగంలో లభిస్తుందని దాన్ని ప్రతిష్ఠించి, నిత్యం పూజలు, ఉత్సవాలు చేయమని చెప్పి ఆమె దేవిలో ఐక్యమయ్యిందన్నది చారిత్రక గాథ. అలా ఆమె పూసపాటి రాజుల ఇల వేలుపుగా విజయనగరం ప్రజల అమ్మ గా అవతరించారు అని చరిత్రలో చెబుతారు. పైడితల్లి అమ్మవారి ఉత్సవాలలో అతి పెద్ద ఆకర్షణగా సిరిమానోత్సవం ఉంటుంది.

## ఇగ్నో పరీక్ష ఫీజు గడువు అక్టోబర్ 20 వరకు పొడిగింపు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిసెంబర్ 2025 లో నిర్వహించే టర్మ్ ఎండ్ పరీక్షలకు ఆన్ లైన్ ద్వారా చెల్లించే పరీక్ష ఫీజు గడువు తేదీని ఈ నెల 20 వ తేదీ వరకు పొడిగించినట్లు ఇగ్నో ప్రాంతీయ కేంద్రం రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె. సుమలత మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అలాగే 21వ తేదీ నుంచి 26వ తేది వరకు రూ. 1100/- ఆలస్య రుసుముతో ఆన్ లైన్ ద్వారానే చెల్లించాలన్నారు.డిసెంబర్ సెషన్ కు సమర్పించే అసైన్మెంట్ తేదీని కూడా ఈ నెల 31 వరకు పొడిగించి నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వారికి కేటాయించిన అధ్యయన కేంద్రాలలో సమర్పించాలని ఆమె తెలిపారు. ఇతర వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలో గల ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా గాని లేదా 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియచేశారు.

## వ్యర్థ్యాలను వేరు చేసి సేకరించాలి

**వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండరాదు**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యర్థ్యాలను వేరు వేరుగా సేకరించాలని, వర్షపు నీటి నిల్వలు రోడ్డుపైన ఉండరాదని విజయవాడ నగరపాల క సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. మంగళవారం ఉదయం తన పర్యటనలో భాగంగా లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, విశాలాంధ్ర రోడ్డు, బి.ఆర్.టి.ఎస్ రోడ్డు, ఎన్ ఆర్ పి రోడ్డు, శివాలయం వీధి, భగత్ సింగ్ రోడ్డు, చల్లపల్లి వారి వీధి, కేదారేశ్వరపేట, రామలింగేశ్వరపేట, లోటస్ ల్యాండ్మార్క్, సీకే రెడ్డి రోడ్డు, బుడమేరు వంతెన, దేవీనగర్ మెయిన్ రోడ్డు, మధురానగర్ ఆర్ఓబి, అయోధ్య నగర్ ప్రాంతాలని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటివద్దనే వ్యర్థ్యాలను వేరు చేసి సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి ప్రజలనుండి సేకరించాలని, వర్షపు నీటి నిల్వలను ఎక్కడ ఉంచరాదని, ఎప్పటికప్పుడు మొన్సూన్ రెస్పాన్స్ టీం అప్రమత్తంగా ఉంటూ నిల్వలను వాహనాల సహాయంతో తొలగించాలని, నగరం లో దోమలను నిర్మూలించేందుకు యాంటీ లార్వే ఆపరేషన్లు నర్వహిస్తూ ప్రజలకు దోమల వల్ల అటువంటి ఆరోగ్య సమస్యలు రానివ్వ కూడదని కమిషనర్ అన్నారు. తదుపరి అయోధ్యనగర్ లో గల అన్న కాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అన్న కాంటీన్ కు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.

## పౌర్ణమి సందర్భంగా కొత్తపేట వేణుగోపాల స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కొత్తపేట శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విజయవాడ కొత్తపేట బ్రాహ్మణ వీధిలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో పంచామృత అభిషేకం చేశారు. వందేళ్ళ పైనే చరిత్ర కలిగిన ఈ ఆలయం సుమారు ఐదేళ్ళ క్రితమే ఆనాటి దేవాదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు చొరవతో యదువంశస్తుల చేతికి వచ్చింది. అప్పటినుంచి ప్రతినెలా పౌర్ణమి రోజున సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం 8:30 నిమిషములకు బాలసుబ్రమణ్యేశ్వర స్వామికి పంచామృతాభిషేకము నిర్వహించారు. ఆ తరువాత 9 గంటలకు రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారు వివాహం కాని వారు సంతానం లేని వారు ఈ సత్య దేవుని వ్రతము చేసినచో స్వామి వారి యొక్క అనుజ్ఞ కలుగుతుంది. కనుక భక్తులందరూ విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి తీర్థప్రసాదాలను పొందగలరని ఆలయ పాలకవర్గ కమిటీ సభ్యులు భక్తులకు పదే పదే చెబుతున్నారు. తత్ఫలితంగా ఆలయానికి భక్తుల రద్దీ పెరిగిందని చెప్పొచ్చు.

## శాఖాధిపతులతో కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సమీక్ష సమావేశం





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బుధవారం ఉదయం జరిగే కౌన్సిల్ ఎజెండా పై నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల తమ చాంబర్లో మంగళవారం ఉదయం శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కౌన్సిల్ ఎజెండా, అడిషనల్ ఎజెండా ఉన్న ప్రతిపాదనలను శాఖధిపతులతో చర్చించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సభ్యులు ఇచ్చిన ప్రతిపాదనలను అధికారులు అందరూ సహకరించాలని, ప్రజల కోసం విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు.ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఇంచార్జ్ మరియు ఎస్టేట్ ఆఫీసర్ ఎ శ్రీధర్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కే అర్జున్ రావు, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి.సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సురేఖ, శ్రీనివాస్ రెడ్డి, సామ్రాజ్యం, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ చక్రవర్తి, అకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణమూర్తి, స్టేట్ ఫైర్ ఆఫీసర్ నరేష్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి సోమశేఖర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ చైర్మన్ గా ఏడాది పదవీ కాలం పూర్తి చేసుకున్న కొనకళ్ళ నారాయణ

**అభినందనలు తెలిపిన పలువురు సిబ్బంది**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఏపీ పిటిడి (ఆర్టీసీ) బిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్పీ. శేషగిరిరావు ఆధ్వర్యంలో కొనకళ్ళ నారాయణ ని మంగళవారం పలువురు అభినందించారు.ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ గా కొనకళ్ళ.నారాయణ పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంవత్సరంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆలోచనలతో అన్ని వర్గాల మహిళలకు ప్రయోజనం చేకూర్చే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకం శ్రీశక్తి పథకం చైర్మన్ కొనకల్ల నారాయణ ఆధ్వర్యంలో అమలు జరిగి విశేష ప్రజాదరణ పొందుతూ కోట్లాదిమంది మహిళలకు లబ్ధి చేకూరుతున్న సందర్భంగా వారికి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీపీటీడీ (ఆర్టీసీ) విజిలెన్స్ , సెక్యూరిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డి. అంకినీడు, పి. వెంకటేశ్వరరావులు శుభాకాంక్షలు తెలియజేశారు .

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. విజయవాడ వాల్మీకి (బోయ) సేవా సంఘం ఆధ్వర్యంలో భీమన వారి పేటలోని వాల్మీకి భవన్ లో నిర్వహించిన ఈ వేడుకలలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పాల్గొన్నారు. వాల్మీకి సేవా సంఘం సభ్యులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయవాడ వాల్మీకి ,(బోయ) సేవా సంఘం ఆధ్వర్యంలో పదో తరగతిలో అత్యధిక మార్కుల సాధించిన 84 మంది విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ చేతుల మీదుగా ఉపకార వేతనాలను అందించారు. వాల్మీకి బోయ సేవా సంఘం అధ్యక్షుడు నరసింహారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ గా నిర్వహిస్తూ బీ సీ ల ఆత్మగౌరవాన్ని పెంచిందన్నారు. పశ్చిమ లో వాల్మీకిల సంక్షేమం కోసం ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారని తెలిపారు. వాల్మీకి మహర్షి బోధనలు , సామాజిక న్యాయం విలువలు పై పలువురు తమ ప్రసంగాల్లో తెలియజేశారు. వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు .ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సేవా సంఘం అధ్యక్షుడు బరిగె నరసింహారావు, ఉపాధ్యక్షుడు మల్లా కృష్ణమూర్తి, సెక్రటరీ సాంబశివరావు, కోశాధికారి ప్రసాద్,వలిశెట్టి శ్రీనివాసరావు, చొప్పవరపు భాను ప్రకాష్, కామినేని శ్రీనివాస్, శీలం సూర్యనారాయణ, భోగ్యం గోపాలకృష్ణ, దుర్గమ్మ గుడి పాలకమండలి సభ్యులు అవ్వారు బుల్లబ్బాయి, బీ ఎస్ కే పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయంగా ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయం.



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మంగళవారం జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తొలుత అతిథులు.. స్వచ్ఛతా వారియర్స్‌తో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజశేఖర బాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీ ధ్యానచంద్ర , తదితరులతో కలిసి 50 మంది విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ......స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి జై స్వచ్ఛ సేవక్ నినాదాన్ని ఇచ్చారని.. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛ సేవక్ దళాల ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు, దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో గౌరవ సీఎం ఆలోచనలకు అనుగుణంగా స్వచ్ఛాంధ్ర పురస్కారాలు అందజేస్తున్నామని తెలిపారు. నేడు పురస్కారాలు అందుకుంటున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛాంధ్రకు బ్రాండ్ అంబాసిడర్‌లని.. సమష్టి కృషితో స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ముందుకుతీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలుపుదామని పిలుపునిచ్చారు. అత్యంత పారదర్శకంగా రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు, జిల్లా స్థాయిలో 1,257 అవార్డులను వివిధ కేటగిరీల్లో అందించినట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.

## వాల్మీకి మహర్షి భవన్ లో ఘనంగా వాల్మీకి జయంతి ఉత్సవాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ ఆదేశం మేరకు ఎన్టీఆర్ జిల్లాలో వాల్మీకి జన్మదిన సందర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని మిల్క్ ఫ్యాక్టరీ ఎదురుగా ఉన్న వాల్మీకి మహర్షి భవన్ లో మంగళవారం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. బలివాడ శివకుమార్ పట్నాయక్, అవ్వరు బుల్లబ్బాయి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ విచ్చేసి వారికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఆయన యుక్త వయసులో ఒక దొంగగా ఉన్నటువంటి వ్యక్తి ఆ తరువాత నారద బ్రహ్మ వారి ఆదేశం మేరకు ఒక మంచి కవిగా ఒక మంచి రచనలు చేస్తూ వాల్మీకి రామాయణాన్ని రచించడంలో వారు చేసిన కృషిని ఇవాల్టికి గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని వారు తెలియజేశారు. వారికి భారతీయ జనతా పార్టీ ఘనంగా నివాళు లర్పించడం అలాగే వారి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని చెప్పి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లపరాజు, దేవిన హరిప్రసాద్ శివ లలితా పద్మజ బెమర మురళి , సుబ్రహ్మణ్యం, వీరబాబు, లక్ష్మణరావు, బీరం శ్రీనివాసరావు, విజయ్ కుమార్ పాల్గొని జయప్రదం చేశారు. అనంతరం వారికి నినాదాలు చేస్తూ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది

## వాల్మీకి మహర్షి కి నివాళులు అర్పించిన పోలీసు కమిషనర్ రాజశేఖర బాబు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాల్మీకి మహర్షి జయంతి సందర్భముగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసిన పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు నివాళులు అర్పించారు. మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు, పోలీస్ అధికారులతో కలిసి పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగాపోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.... వాల్మీకి మహర్షి ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యంను సంకలనం చేశారని, యుగాలు మారినా చెక్కుచెదరని కుటుంబ విలువలు, ధర్మం, మానవ సంబంధాలను బోధించే ఉన్నతమైన ఆదర్శ కావ్యంగా రామాయణాన్ని వాల్మీకి మహర్షి సమాజానికి అందించారు. వేటగాడు రత్నాకరుడు, మహర్షి వాల్మీకిగా మారిన వృత్తాంతం మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించింది. ఈ మహనీయుని జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ధర్మబద్ధంగా, ముందుకు సాగాలి. రామాయణం స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకోవాలని మరియు ధర్మబద్ధంగా జీవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తోపాటు పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్ని వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళు లు అర్పించారు.

## కేబీఎన్ కళాశాల ఎన్సిసి విద్యార్థుల ప్రతిభ



**విజయవాడ పశ్చిమ సెప్టెంబర్ 7:(వార్తా ప్రభ ప్రతినిధి)**17వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి ఆర్మీ విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి హై స్కూల్ లో నిర్వహించిన వార్షిక శిక్షణా క్యాంపులో వివిధ విభాగాలలో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచి పలు పతకాలు అందుకున్నారని కేబీఎన్ కళాశాల కార్యదర్శి డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. మంగళవారం కాలేజీలో నిర్వహించిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 24 నుంచి పది రోజులు పాటు జరిగిన శిక్షణ కార్యక్రమంలో తమ విద్యార్థులు ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, డ్రిల్, యోగ, ఫీల్డ్ క్రాఫ్ట్, బాటిల్ క్రాఫ్ట్, సైబర్ సెక్యూరిటీ, ఫైర్ ఫైటింగ్, ప్రకృతి వైపరీత్యాలు అనే అంశాలలో సర్వోన్నత ప్రతిభ కనబరచి బంగారు పతకాలు పొందారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వంశీకృష్ణవేణి మాట్లాడుతూ తమ విద్యార్థిని కే స్రవంతి (బి ఎ మూడో సంవత్సరం) ఐజిసి ఆర్డిసి కి ఎంపికైనట్లు చెప్పారు. ఉత్తమ కంపెనీ సీనియర్, ఉత్తమ క్వార్టర్ మాస్టర్, ఉత్తమ గార్డు కమాండర్, ఉత్తమ వీడియో గ్రాఫర్, ఉత్తమ బంకర్ బ్లాస్ట్ కమాండర్ విభాగాలలో పతకాలతో పాటు 27 మెరిట్ సర్టిఫికెట్స్ పొందినట్లు చెప్పారు. కళాశాల ప్రెసిడెంట్ ఉసిరిక ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ, పిఎల్ రమేష్ విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు.

# ప్రతిభ గల క్రీడాకారులు పల్లెల్లోనే ఉన్నారు

**జడ్.పి.టి.సి అన్నవరపు ఎలిజబెత్ రాణి**



**గన్నవరం, అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రతిభ గల క్రీడాకారులు పల్లెల్లోనే ఉన్నారని,వారిని గుర్తించి ప్రోత్సహిస్తే దేశం గర్వించదగ్గ క్రీడాకారులు గా రాణించగలరని గన్నవరం జడ్ పి సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి అన్నారు. గన్నవరం మండల స్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య క్రీడలు బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం నాడు ప్రారంభం సందర్భంగా ఆమె విచ్చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఏ. సునీల అధ్యక్షత వహించారు. ఎలిజబెత్ రాణి మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇచ్చి సాధన చేయడం ద్వారా ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని సూచించారు.ఈ వయసులో ప్రతి యువతి యువకులు ఆటలు మీద శ్రద్ధ పెడితే భవిషత్ లో మీ ఆరోగ్యానికి ఇవి ఎంతో తోడ్పాటు నిస్తాయి అన్నారు.తను ఈ సారి జడ్పీ సమావేశంలో క్రీడలకు ప్రాధాన్యత గూర్చి మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని తెలిపారు.నైపుణ్యం గల క్రీడాకారులకు సహకారం అందిస్తామన్నారు. క్రీడలలో సాధించిన ప్రగతితో విద్యార్థులు స్పోర్ట్స్ కోటాలో సీట్లు, ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు.సునీల మాట్లాడుతూ తమ క్రీడా ప్రాంగణం ఉత్తమ క్రీడాకారుల రూపకల్పన కేంద్రం గా వర్ధిల్లుతుందని తెలిపారు. గన్నవరం మండల హీల్ ప్రతినిధి బి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఖాళీ సమయంలో ఆట స్థలంలో సాధన చేసేందుకు కేటాయించాలన్నారు. గన్నవరం మండల క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు మాట్లాడుతూ మూడు రోజుల పాటు మండల స్థాయి లో ఏడు క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తొలి రోజు అండర్ 14,17 బాలికలకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. గన్నవరం మండలం లోని పాఠశాలల నుండి 200 మంది బాలికలు పోటీలకు హాజరైనారని తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని డివిజనల్ స్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో గన్నవరం సబ్ జోన్ కార్యదర్శి యస్. వెంకటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ మీరా సాహెబ్, సి హెచ్. బాల కృష్ణ,కే. టాన్య గిరి, బి. శాంతి కిరణ్, కే. విజయ కుమారి పాల్గొన్నారు. కాగా ఎలిజబెత్ రాణి వాలీబాల్ సర్వీస్ చేయగా ఆటలు ప్రారంభమైనాయి.

## ఎస్పీని మర్యాదపూర్వక కలిసిన ఎన్జీవో శ్వేత ఆకూరి.



**మచిలీపట్నం అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు ఆకూరి శ్వేత జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ను ఎస్పీ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వం కలిసి మొక్కను అందించారు. ఈ సందర్భంగా దసరా వేడుకలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగబోయే పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పలు సేవ కార్యక్రమాలను శ్వేత జిల్లా ఎస్పీకి వివరించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు.



**మచిలీపట్నం అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా పోలీస్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలైన మహర్షుల్లో ఒకరు. ఆయన రచించిన ఆదికావ్యం "శ్రీమద్రామాయణం" మన సంస్కృతిలో ధర్మం, న్యాయం, కర్తవ్య నిబద్ధత వంటి విలువలకు మార్గదర్శక గ్రంథమని పేర్కొన్నారు. యుగాలు మారిన కూడా నేటి తరానికి ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించిన రామాయణ మధుర కావ్యం ఎంతో ఆదర్శవంతమైనదని, మొదటిసారి సంస్కృతంలో శ్లోకాలు రచించినందుకు వాల్మీకి మహర్షిని ఆది కవిగా, రామాయణాన్ని ఆదికావ్యంగా పిలవడం జరిగిందన్నారు. మహర్షి వాల్మీకి జీవితం ప్రతి మనిషికి సత్మార్గం, ఆత్మసాక్షాత్కారం, మానవతా విలువల వైపు నడిపించే మార్గంగా నిలుస్తుంది అన్నారు. వాల్మీకి మహర్షి బోధనలు నేటి సమాజంలో సమానత్వం, నీతి, క్రమశిక్షణ, సేవామార్గం వంటి విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మనిషి లో మార్పు వస్తే మహర్షిగా మారగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని, రామాయణం స్ఫూర్తితో కుటుంబ, మానవతా విలువలను పెంపొందించుకొని ధర్మబద్ధంగా జీవించాలని తెలిపారు.

## కర్తవ్య పాలన



కలం కత్తి పట్టుకుని
అవినీతిని ఖండించుము
అక్షరాలు నేర్చుకుని
తొలగించుము అజ్ఞానము
స్వయం కృషిని నమ్ముకుని
అభివృద్ధిని సాధించుము
సన్మార్గం ఎంచుకుని
మంచినే బోధించుము
విశ్వాసం పెంచుకుని
ఆశయాన్ని నెరవేర్చుము
ఉత్తేజము పుంజుకుని
మేటి పనులు చేపట్టుము
సంశయాలు మానుకుని
పొందుకొనుము ఆనందము
తలంపులు దిద్దుకుని
చాటుకో! ఆదర్శము
కన్నవారు వేల్పులని
కడవరకు ప్రేమించుము
వృద్ధులే మాన్యులని
మనసుతో సేవించుము

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, 9966414580

## అత్యంత శోభాయమానంగా పౌర్ణమి గిరి ప్రదక్షిణ





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గ అమ్మవారి పౌర్ణమి గిరి ప్రదక్షిణ మంగళవారం వేకువజామున అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవారి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) వి.కె. శీనానాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించి, దృష్టి దోష నివారణకు గుమ్మడికాయను కొట్టారు. నూతన చైర్మన్ బోర్ర రాధాకృష్ణ, దేవాదాయ శాఖ ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ జె సి భ్రమరాంబ ఇరువురు విశేష అతిథులుగా పాల్గొని ఉన్నారు.గిరి ప్రదక్షిణలో అశేష భక్తజనం ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో శీనా నాయక్ పాల్గొన్నారు. వారు ఆలయ స్థానాచార్యులు శివ ప్రసాద్ శర్మ , ముఖ్య అతిథులు శ్రీనివాస్ శాస్త్రి తో కలసి భక్తులతో శ్రీ అమ్మవారి గిరిప్రదక్షిణకు పాదయాత్రగా ముందుకు సాగారు. దీంతో భక్తుల్లో, ఆలయ సిబ్బందిలో మరింత ఉత్సాహం పెరిగింది.వేకువజామునే వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కనుల పండువగా జరిగిన ఈ దృశ్యాన్ని తిలకించిన భక్తులు ఆనందంలో మునిగిపోయారు. పౌర్ణమి గిరి ప్రదక్షిణ విజయవంతంగా ముగిసింది. పౌర్ణమి రోజున ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేయడం వల్ల కోరికలు నెరవేరి, సుఖసంతోషాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. గిరి ప్రదక్షిణ సాంప్రదాయాన్ని అనుసరించి వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందుతారు.ఆధ్యాత్మిక వాతావరణం: ఈ గిరి ప్రదక్షిణలో సంప్రదాయ కళా ప్రదర్శనలతో ఆధ్యాత్మిక వాతావరణం తీసుకొచ్చారు.

## అత్యుత్తమ గ్రామ పంచాయతీ గా పెనుగంచిప్రోలు




**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 7( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ లో చక్కగా పారిశుధ్య నిర్వహణ,తడి చెత్త, పొడి చెత్త, సేకరణ, రోడ్ల వెంట మొక్కల పెంపకం, రోడ్ల వెంట చెత్త కుప్పలు, పెంటదిబ్బ లు లేకుండా చేయడం, వీధి లైట్ల నిర్వహణ, మంచి నీటి సరఫరా, ఉత్తమ ప్రజా సేవల నిర్వహణ లో పెనుగంచిప్రోలు మేజర్ పంచాయతీ ఎన్టీఆర్ జిల్లా లో అత్యంత ఉత్తమ సేవలు అందించింది. ఈ మేరకు పెనుగంచిప్రోలు సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి విజయవాడ లో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మి షా చేతుల మీదుగా అత్యంత ఉత్తమ ప్రతిభా అవార్డు మంగళవారం అందుకున్నారు. నందిగామ ఆర్ డి ఓ బాలకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారిణి లావణ్య, పెనుగంచిప్రోలు గ్రామ పంచాయతీ కార్యదర్శి గొర్రె పాటి శ్యాం కుమార్ లు ఈ అవార్డుల కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మి షా మాట్లాడుతూ సర్పంచ్ పద్మకుమారి కి అభినందనలు తెలిపారు. సర్పంచ్ పద్మ కుమారి మాట్లాడుతూ ఈ అవార్డు పవిత్ర పుణ్య క్షేత్ర మైన పెనుగంచిప్రోలు గ్రామ ప్రజలకు అంకితం ఇస్తున్నానని చెప్పారు. పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారులు, ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, మండల ఎం పి డి ఓ, శ్రీను, ఈ ఓ పి ఆర్ డి సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి గొర్రె పాటి శ్యాం కుమార్,సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజలు అందించినసహాయ సహకారం తో పెనుగంచిప్రోలు గ్రామాన్ని ఆదర్శం గా తీర్చి దిద్దామని అన్నారు.పెనుగంచిప్రోలు కు ఉత్తమ అవార్డు రావడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పద్మ కుమారి కి అభినందనలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.




## నదిలో బూడిద నీరు పై చర్యలు తీసుకోండి

**- ఎన్టీటీపీఎస్ సీఈకి సామాజిక కార్యకర్త ప్రసన్న బోస్ వినతి**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 7 (వార్తా ప్రభ ప్రతినిధి):** భవిష్యత్ లో బూడిద నీరు కృష్ణా నదిలోకి వదలకుండా ఎన్టీటీపీఎస్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త నల్లమోతు ప్రసన్న బోస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎన్టీటీపీఎస్ చీఫ్ ఇంజనీర్ పి.శివరామాంజనేయులుకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. గత రెండు రోజుల నుంచి ఎన్టీటీపీఎస్ లోని స్టేజ్ – 1 నుంచి 5 వరకు వందల టన్నుల బూడిదలు విచక్షణ రహితంగా విడుదల చేసి బుడమేరకాల ద్వారా కృష్ణ నదిలో కలుపుతున్నారని చెప్పారు. ప్రజల తాగునీటిని కలుషితం చేస్తున్న ఏపీ జెన్ కో, ఎన్టీటీపీఎస్ యాజమాన్యం చర్యల వల్ల పడుతున్న ఇబ్బందులను చీఫ్ ఇంజనీర్ కు వివరించారు. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యల నివారణ కోసం సంస్థ తీసుకోబోయే జాగ్రత్తలను మీడియా ముఖంగా ప్రజలకు తెలియజేయాలని కోరారు. నీటి కాలుష్యానికి కారకులైన వారిపై శాఖాపరమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## త్వరలో ఊరూవాడా స్వచ్ఛ సేవక్ దళాలు!

**విజయవాడ,అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వచ్ఛాంధ్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి జై స్వచ్ఛ సేవక్ నినాదాన్ని ఇచ్చారని.. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛ సేవక్ దళాల ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.మంగళవారం నగరంలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జిల్లాస్థాయి స్వచ్ఛాంధ్ర పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తొలుత అతిథులు.. స్వచ్ఛతా వారియర్స్‌తో కలిసి మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టాభిరామ్‌తో పాటు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం తదితరులతో కలిసి 50 మంది విజేతలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో గౌరవ సీఎం ఆలోచనలకు అనుగుణంగా స్వచ్ఛాంధ్ర పురస్కారాలు అందజేస్తున్నామని తెలిపారు. నేడు పురస్కారాలు అందుకుంటున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛాంధ్రకు బ్రాండ్ అంబాసిడర్‌లని.. సమష్టి కృషితో స్వచ్ఛాంధ్ర ఉద్యమాన్ని ముందుకుతీసుకెళ్లి రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలుపుదామని పిలుపునిచ్చారు. అత్యంత పారదర్శకంగా రాష్ట్ర స్థాయిలో 69 అవార్డులు, జిల్లా స్థాయిలో 1,257 అవార్డులను వివిధ కేటగిరీల్లో అందించినట్లు పట్టాభి తెలిపారు. ఎన్‌టీఆర్ జిల్లాలో సమర్థవంతమైన, నిబద్ధత కలిగిన అధికారుల వల్లే ఎన్‌టీఆర్ జిల్లాకు అత్యధిక అవార్డులు లభించాయని.. పేరుకు తగ్గట్లు ఎన్‌టీఆర్ జిల్లా అన్ని అంశాల్లోనూ ముందుండేందుకు తమ భాగస్వామ్యం ఉంటుందన్నారు. విజయవాడలో అద్భుతమైన కెనాల్ నెట్‌వర్క్ ఉందని.. మైక్రో ఎస్‌టీపీల ద్వారా శుద్ధిచేసిన నీరు కాల్వలులోకి వెళ్లేలా చేస్తే త్వరలోనే వాటర్ ట్యాక్సీల ఏర్పాటు సాకారమవుతుందని పేర్కొన్నారు. వాటర్ ట్యాక్సీల వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. త్వరలో గ్రామాలకు 12 వేల ట్రై సైకిళ్లు అందిస్తామని, 1,600 ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయనున్నామని.. శుభ్రంచేసిన డంపింగ్ యార్డులను హరిత స్థలాలుగా అభివృద్ధి చేయనున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు.

**ఓ చిన్న పిలుపు.. పెద్ద మార్పునకు నాంది :: కలెక్టర్ లక్ష్మీశ** ఓ చిన్న పిలుపు, సంకల్పం.. పెద్ద మార్పునకు నాంది అవుతుందని.. అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సమష్టి కృషితో జిల్లా స్వచ్ఛాంధ్రలో ముందంజలో నిలిచిందని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం నిర్వహించే కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయన్నారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సాకారానికి స్వచ్ఛాంధ్ర కీలకమని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించకుండా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

## వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపాలి



**పోడూరు: అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ తీసుకోవాలని పోడూరు మండల విద్యాశాఖాధికారి–2 జీ. వి. సూర్యనారాయణ అన్నారు. పాఠశాలల సాధారణ సందర్శనలో భాగంగా మంగళవారం చింతలగరువులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలని ఆకస్మికంగా సందర్శించారు. తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన తీరును, విద్యార్థుల హాజరుని, పాఠశాల మధ్యాహ్న భోజన పథకం అమలుతీరుని పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపాలని, నూరుశాతం విద్యార్థుల హాజరుకి కృషి చేయాలని,ప్రతి రోజూ ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన సదస్సు




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పశ్చిమ లోని స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థిక అభ్యున్నతికి ఎమ్మెల్యే సుజనా చౌదరి కృషి చేస్తున్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను గురించి తెలియజేస్తూ వారిని మరింత ప్రోత్సహించేలా అవగాహన కల్పిస్తున్నారు . 35 వ డివిజన్ లోని సమైక్య, డ్వాక్రా సంఘాల మహిళలకి కేదారేశ్వరపేట , ఫ్రూట్ మార్కెట్ ప్రాంతంలోని వీఎంసీ కళ్యాణ మండపం లో మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది వారి ఆరోగ్యంపై అవగాహన కల్పించి ఆర్థిక స్వావలంబన కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పవర్ గ్రిడ్ ట్రైనింగ్ ఇంచార్జ్ సైదులు నాయక్, అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక, పిళ్ళైయార్ ఆయుర్వేద వైద్యశాల డాక్టర్ సత్య ప్రశాంత్ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి,35 వ డివిజన్ టీడీపీ అధ్యక్షురాలు బుధాల నంద కుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పవర్ గ్రిడ్ ట్రైనింగ్ ఇంచార్జ్ సైదులు నాయక్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్మార్ట్ మీటర్ వర్క్స్, డిజిటల్ మార్కెటింగ్, మహిళల కోసం టైలరింగ్, డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితర కోర్సులలో నైపుణ్య శిక్షణ ఇస్తున్నామని నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కృషి చేస్తున్నామన్నారు ఆసక్తి ఉన్నవారు రోటరీ నగర్ లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో సంప్రదించాలన్నారు.ఒమేగా అను మై బేబీ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మౌనిక మహిళలు ఎదుర్కొంటున్న పలు అనారోగ్య సమస్యలకు అవగాహన కల్పించారు క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది రియాజ్ సుల్తానా,మోహనలక్ష్మి, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు శ్రీరాం లలిత, ప్రసన్న లక్ష్మి,డ్వాక్రా మహిళలు, ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.

## తమ డిమాండ్లను ప్రభుత్వం గుర్తించాలని ఆశ వర్కర్లు ఆందోళన.....




**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 7( వార్త ప్రభ)** ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెనుగంచిప్రోలు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆశా వర్కర్లు మంగళవారం నిరసన తెలిపారు. ఆశా వర్కర్స్ మాట్లాడుతూ ఆశ వర్కర్లు ఫిక్స్ వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలి. (జాతీయ సెలవులు, పండుగ సెలవులు, వారాంతపు సెలపు, క్యాజువల్ లీవ్స్, మెడికల్ లీవ్స్), మొబైల్స్, సిమ్ కార్డ్స్ ఇవ్వాలి. అంత్యక్రియల ఖర్చులకు రూ.20,000/-లు చెల్లించాలి. నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలి.పి హెచ్ సి కి వెళ్ళిన ప్రతి సందర్భంలో టిఎ,డిఎలు ఇవ్వాలి. ఏఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలిని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ను ఆశా వర్కర్లుగా మార్పు చేయాలని. అప్పటివరకు ఆశాలతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల నియామకం జరగాలన్నారు. నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలిని.ఆశాలతో రికార్డ్స్ మరియు అదనపు పనులు చేయించరాదుని చేయాలని ఒత్తిడి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలిని.అధిక పని భారం తగ్గించాలని నూతన యూనిఫామ్ ఇవ్వాలని, డెలివరీ సమయాల్లో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆశా వర్కర్లు పోరాటాలను ఉధృతం చేస్తామని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక వైద్య అధికారిణి డాక్టర్ నాగరాణి కి డిమాండ్ల పత్రాన్ని అందజేశారు...

# సమిష్టి కృషితోనే సంబరాలు విజయవంతం

**● దసరా మహోత్సవ యజ్ఞంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు, ధన్యవాదములు-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ● ఒక అద్భుత ఘట్టం ముగిసింది :: విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు ● కృష్ణానదికి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన తరుణంలో నిర్వహించిన ఈ దసరా ఓ కేస్ స్టడీ వీఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర ● దసరా మహోత్సవాల ప్రశాంత నిర్వహణపై జిల్లా యంత్రాంగానికి అభినందనలు ● అధికారులకు ప్రశంసాపత్రాల అందజేత**





**విజయవాడ, అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దసరా ఉత్సవాలను నిర్విఘ్నంగా నిర్వహించడానికి కారకులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ధన్యవాదాలు తెలిపారు. దసరా నవరాత్రులను విజయవంతంగా ముగియడంపై అన్ని శాఖల అధికారులతో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన సమావేశానికి కలెక్టర్ లక్ష్మీశ , నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, వియంసి కమిషనర్ ధ్యానచంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ... తొక్కిసలాటలు వంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడంలో సఫలమయ్యామని చెప్పారు. ఈసారి దసరా 11 రోజులు నిర్వహించామని, భక్తులు గత సంవత్సరం కంటే అధికంగా, 16.5 లక్షలు వచ్చారని, అయినా ఎలాంటి ఇబ్బంది లేకుండా పూర్తి సమన్వయంతో దర్శన ఏర్పాట్లు చేసామని చెప్పారు. గత సంవత్సరం దసరా అనుభవాలతో నగర పోలీస్ కమిషనర్ ఒక పుస్తకం రూపొందించారని, ఇప్పుడు అన్ని శాఖల అభిప్రాయాలతో ఒక పుస్తకాన్ని రూపొందిస్తామని చెప్పారు. భవిష్యత్తులో దసరా నిర్వహణకు ఈ పుస్తకం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఫీడ్ బ్యాక్ ను లిఖితపూర్వకంగా తెలపవచ్చన్నారు. ఉత్సవాల సక్రమ నిర్వహణకు సహకరించిన అన్ని శాఖల అధికారులతోపాటు గుంటూరు, కృష్ణ జిల్లాల కలెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ... ఈ సంవత్సరం దసరా ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయడం తన 27 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద సవాలు అని చెప్పారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులతో పాటు, కార్నివాల్ కు వచ్చిన వారిని కూడా పరిగణనలోకి తీసుకుంటే 20 లక్షలు అవుతారని, ఇంతమందికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడడం సాధారణ విషయం కాదన్నారు. గత సంవత్సరం తొక్కిసలాట జరుగుతుందేమో అని కొన్ని సందర్భాల్లో భయపడ్డానని, ఈసారి అందుకు ఆస్కారం లేకుండా చక్కటి ప్రణాళికతో నిర్వహించామని తెలిపారు. ఎవరైనా నేరస్తులు వస్తున్నారా అనేది తెలుసుకోవడానికి 1,44,000 మంది ఫోటోలతో ఎఫ్ ఆర్ ఎస్ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం వల్ల క్యూలైన్లు, పాసుల విషయంలో గతం కంటే మెరుగైన ఫలితాలు సాధించామన్నారు. రూ. 500, టికెట్లను తీసివేయటం సత్ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. పారిశుధ్య సిబ్బంది, ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసు సిబ్బంది కూడా అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు.

**వీఎంసి కమిషనర్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ....** జిల్లా కలెక్టర్ లక్ష్మీశ రోజులో మూడుసార్లు సాధారణ భక్తుడిగా క్యూలైన్లో వెళ్లి దర్శనం చేసుకున్నారని, పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని లోపాలు ఏవైనా ఉంటే వెంటనే సరిదిద్దు ఎందుకు వీలుగా ఒక కలెక్టర్ ఇన్నిసార్లు క్యూ లైన్ లో వెళ్లడం ఇదే మొదటిసారని చెప్పారు. పూర్తి సమన్వయం ఉంటే అద్భుతాలు జరుగుతాయనడానికి ఈ ఉత్సవాల నిర్వహణే నిదర్శనమన్నారు. రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేసిన సమయంలో నిర్వహించిన ఈ దసరా ఒక కేస్ స్టడీగా నిలిచిపోతుందని చెప్పారు.

**డీసీపీ సరిత మాట్లాడుతూ...** ప్రణాళిక, సన్నద్ధత, అమలు మూడూ సక్రమంగా జరగటం వల్లే ఈ కార్యక్రమం విజయవంతమైందన్నారు. అన్ని శాఖల మధ్య చక్కటి సమన్వయం ఉండడానికి కలెక్టర్, సిపి, వియంసి కమిషనర్లు చేసిన కృషే కారణమన్నారు. దసరా మహోత్సవాలు విజయవంతం కావడానికి కృషిచేసిన అధికారులకు కలెక్టర్, పోలీస్ కమిషనర్, వి ఎం సి కమిషనర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు కె.చైతన్య, కే.మాధురి, కే.బాలకృష్ణ, డిఆర్ఓ ఎం. లక్ష్మీ నరసింహ, అన్ని శాఖల జిల్లా అధికారులు, వీఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## రానున్న మూడు రోజులు రాష్ట్రంలో భారీ వర్షాలు

**విజయవాడ, అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలో మరో మూడు రోజులు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ఈదురుగాలులు వీచే అవకాశముందని తెలిపింది. గంటకు నలభై నుంచి యాభై కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. ఉరుములతో కూడిన వర్షాలు పడతాయని, కొన్ని ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశముంది. ఏపీలోని విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి, కోనసీమ,గుంటూరు, పల్నాడు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరికొన్ని కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది.

# నకిలీ మద్యం కుంభకోణంపై సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

**దోషులను కఠినంగా శిక్షించాలి- సిపిఎం ధర్నా**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):**ములకలచెరువు ,ఇబ్రహీంపట్నం ప్రాంతాలలో బట్టబయలైన నకిలీ మద్యం రాకెట్ కూటమి ప్రభుత్వం బాధ్యత వహించాలని వెంటనే నకిలీ మద్యం కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అదేవిధంగా దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో సిపిఎం ఆధ్వర్యంలో నకిలీ మద్యం కుంభకోణంపై చర్యలు తీసుకోవాలని,తక్షణం నీటి సరఫరా పునరుద్ధరించాలని కోరుతూ ధర్నా, నిరసన కార్యక్రమంలో నిర్వహించారు. కూటమిపాలనలో గుక్కెడు స్వచ్ఛమైన మంచినీరు దొరకటం లేదు, కల్తీ మద్యం ఏరులై పారుతోందని మండిపడ్డారు. మద్యం సీసాలను పగలగొట్టి కూటమి ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసారు మహిళలు. ఈ ధర్నాలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు పాల్గొన్నారు. మద్యం సీసాలను పగలగొట్టి మహిళలు కూటమి ప్రభుత్వంపై నిరసన తెలిపారు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగుతున్నాయి, నకిలీ మద్యం కుంభకోణం బట్టబయలు అయిందని, సిపిఎం, ప్రజా సంఘాల నేతలు కొండల రావు, బేబీ సరోజినీ,రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొండలమ్మ సన్నిధిలో చండీ హోమం...




**గుడ్లవల్లేరు: అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానములో పౌర్ణమి సందర్భముగా మంగళవారం రుద్ర సహిత చండీ హోమాన్ని వేద మంత్రోచ్ఛరణ నడుమ నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు రుద్రపాక శరశ్చంద్ర శివ సంతోష్ వేద పండితుల బందం ఈ హోమాన్ని చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో కష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకష్ణయ్య, దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ఎకరం రూ. 177 కోట్లు

*- అది భూమా? బంగారు గనా?*

*- రాయదుర్గంలో ప్రభుత్వ భూమి విక్రయం*




**హైదరాబాద్, అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశం దృష్టిని ఆకర్షించింది. రాయదుర్గం నాలెడ్జ్ సిటీలోని ప్రభుత్వ స్థలానికి జరిగిన వేలంలో ఊహించని రికార్డు ధరలు పలికాయి. టీజీఐఐసీ నిర్వహించిన ఈ వేలంలో ఎకరం భూమి ధర ఏకంగా రూ.177 కోట్లు పలకడం విశేషం. ఎంఎస్ఎన్ రియాలిటీ సంస్థ 7.6 ఎకరాల భూమిని ఎకరాకు రూ.177 కోట్ల చొప్పున మొత్తం రూ.1357 కోట్లకు చేజిక్కించుకుంది. మరో 11 ఎకరాలను ప్రెస్టేజ్ రియల్ ఎస్టేట్ కంపెనీ ఎకరాకు రూ.141.5 కోట్ల చొప్పున రూ.1,556.5 కోట్లకు దక్కించుకుంది. హైదరాబాద్ భూముల విలువ అపారమని ఈ ధరలు స్పష్టం చేస్తున్నాయి.

## "ఆటో డ్రైవర్ల సేవలో "..మైనారిటీలకు రూ.41.37 కోట్లు లబ్ది

**అమరావతి అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి) :.**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా మైనారిటీల వర్గాలకు చెందిన డ్రైవర్లకు రూ.41.37 కోట్లు లబ్ధి చేకూరిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం అమలు లో 27,580 మంది లబ్ధిదారులకు రూ.15,000 ప్రకారం వారి వారి అకౌంట్లకు ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హాయంలో మైనారిటీ వర్గాలకు చెందిన డ్రైవర్లకు ఒక్కొక్కరికి కేవలం రూ.10,000 ప్రకారం 24,393 మందికి రూ.24.39 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ఏర్పడిన ఇబ్బందుల నుండి తప్పించేందుకు అర్హులైన ఆటో, తదితర డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం "ఆటో డ్రైవర్ల సేవలో " పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 3977 మందికి, బీసీ కార్పొరేషన్ ద్వారా (బి.సి -ఈ ముస్లింలకు)22,975 మందికి, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 628 మంది మైనారిటీలకు "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు.

# బీసీ రిజర్వేషన్ల జీవోను హైకోర్టు కొట్టేస్తే దానికి బిజెపి పార్టీ ఏ బాధ్యత వహించాలి

**● బీసీ రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా మోసం చేసింది కూడ బిజెపినే ● రాష్ట్ర గవర్నర్ ను కేంద్ర మంత్రులు కలిస్తే గంటలో బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం పొందేది ● ఈరోజు రాష్ట్రంలో జరిగిన బీసీల ఆందోళనలు ఆరంభం మాత్రమే.. ● బీసీ రిజర్వేషన్ లు ఒక్క శాతం తగ్గిన రాష్ట్రం అగ్నిగుండమే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి ● రేపు హైకోర్టులో బీసీలకు న్యాయం జరుగుతుందని పూర్తి విశ్వాసంతో ఉన్నాం- మాజీ ఎంపీ వీహెచ్**

**హైదరాబాద్, అక్టోబర్ 7 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని గత ఇరవై నెలలుగా బీసీ సమాజం ముక్తకంఠంతో కోరుతుంటే బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని, దీనితో రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాలను వేదికగా చేసుకొని బీసీల రిజర్వేషన్ల లకు గండి కొట్టాలని చూస్తున్నారని బీసీ రిజర్వేషన్లు ఒక్క శాతం దగ్గర రాష్ట్రం అగ్నిగుండగా మారుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు నేడు బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన పిలుపుమేరకు బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని రెడ్డి జాగృతి చేస్తున్న కుట్రలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేద్కర్ విగ్రహాల ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు అందులో భాగంగా హైదరాబాదులోని అంబర్పేటలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం ముందు బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ వి హనుమంతరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి రెండు నాలుకల విధానం వల్ల బీసీ రిజర్వేషన్లకు పై తమకున్న వ్యతిరేక భావనతోనే ఢిల్లీలో రాష్ట్రపతి గల్లీలో గవర్నర్ బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలపడం లేదని రాష్ట్రపతి భవన్ ను రాజభవన్ ను ప్రభావితం చేస్తున్న అదృశ్య శక్తి బిజెపి అని ఆయన ఆరోపించారు బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కనీసం గవర్నర్ కలిసి బీసీ రిజర్వేషన్ల చట్టానికి ఆమోదముద్ర వేయించేవారని కానీ ఆ పని బిజెపి చేయడం లేదని ఆయన అన్నారు బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ లేదని రెడ్డి జాగృతి కి చెందిన రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టుల ను వేదికగా చేసుకుని బీసీలను రాజకీయంగా అణచివేయాలని కుట్రలకు పాల్పడుతున్నారని వారి కుట్రలను ఎండగట్టి బీసీ రిజర్వేషన్లను రక్షించుకుంటామని ఆయన తెలిపారు బీసీ రిజర్వేషన్ల పై ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో పూలే అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలకు నిర్వహించామని ఇది బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమేనని, రాష్ట్రంలో ఒక్క శాతం తగ్గిన భవిష్యత్తులో రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా హెచ్చరించారు .మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లు కాపాడుకోవాలని న్యాయస్థానాలు బీసీలకు న్యాయం చేస్తాయని తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని రేపు హైకోర్టులో జరిగే విచారణ కోసం తాము ఎదురు చూస్తున్నామని ఆయన అన్నారు బీసీల కు న్యాయం జరిగే వరకూ బీసీలంతా పార్టీలకతీతంగా ఏకమై ఉద్యమించాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ దిడ్డి రాంబాబు, మాజీ కార్పొరేటర్ గరిగంటి రమేష్, శ్రీకాంతు గౌడ్, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బీసీ జాగృతి రాష్ట్ర అధ్యక్షులు మురళీకృష్ణ,గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దిటి మల్లయ్య, బీసీ మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్, బీసీ యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈడిగి శ్రీనివాస్ గౌడ్,విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కౌల్లె జగన్నాథం, భూదాని సదానందం, మాదేశి రాజేందర్, పానుగంటి విజయ్ గౌడ్ , బూడిద మల్లికార్జున యాదవ్, గూడూరు భాస్కర్ మేరు, సమత యాదవ్, సంధ్యారాణి, జిల్లెల నరసింహ, ఏం అశోక్, బాబూరావు, శైలజ, విజయలక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు..



## తాగునీటి ఘోష వినబడుతోందా..?

**కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):**గత మూడు రోజులుగా నియోజకవర్గ వ్యాప్తంగా మంచినీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు అల్లాడుతుంటే ఆ ఘోష పట్టదని ప్రశ్నించారు కొండపల్లి మున్సిపాలిటీ వైసీపీ ఫ్లోర్ లీడర్ గుంజ శ్రీనివాసు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టిటిపిఎస్ అధికారులు విచక్షణ కోల్పోయి అత్యంత దుర్మార్గంగా వ్యవహరించి థర్మల్ విద్యుత్ కేంద్రం నుంచి భారీ మొత్తంలో బూడిద నీరు కృష్ణా నదిలోకి విడుదల చేయడంతో ఆర్డబ్ల్యూఎస్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిలిచిపోయింది అన్నారు. దీనిపై వైసీపీ ఆధ్వర్యంలో ఆందోళన చేశాం. అధికారుల్లో ఏమాత్రం మార్పు లేదు. పత్రికల్లో, మీడియాలో కృష్ణా నదిలో బూడిద కలపటం దుశ్చర్య అని కథనాలు వస్తున్నా మీకు కనబడటం లేదా అని ప్రశ్నిస్తున్నాం??? అని అన్నారు.

## ఘనంగా సత్యమ్మ తల్లి వార్షికోత్సవం




**జగ్గయ్యపేట అక్టోబర్ 7 (వార్తా ప్రభ )** పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో వెంచేసి ఉన్న సత్యమ్మ తల్లి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం సత్యమ్మ తల్లికి అభిషేకం అలంకరణ నిర్వహించారు. అనంతరం లక్ష్మీ గణపతి, చండీ హోమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులై, తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగిందని. బుధవారం నాడు అమ్మవారి గ్రామోత్సవం ఉంటుందని ఆలయ ప్రైవేట్ ఇంప్రూవ్మెంట్ కమిటీ వారు తెలియజేశారు.

## విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు కూడా ముఖ్యం

*కె.వి.ఆర్ బాలుర హై స్కూల్ హెచ్.ఎమ్ కే జలజ, బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం నక్కా బాబురావు*



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 7( వార్త ప్రభ)** జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో వివిధ ఆటలకు విద్యార్థులను ఎంపిక చేసే కార్యక్రమం స్థానిక కె.వి.ఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల క్రీడా అధికారి వేగినటి వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో వివిధ ఆట స్థలాలను పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల రామారావు, ప్రధానోపాధ్యాయులు నక్క బాబురావు, జలజ లు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు మండలంలోని ప్రైవేటు పాఠశాలల నుండి కూడా ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడం విశేషం. మండలంలోని ఉపాధ్యాయులు మాత్రమే కాక జగ్గయ్యపేట వత్సవాయి మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు కూడా ఈ ఆటలు నిర్వహణలో పాల్గొన్నారు. ఖోఖో కబడ్డీ, షటిల్ బ్యాట్మెంటన్ , చెస్, వంటి ఆటలలో పిల్లల నైపుణ్యాన్ని పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు బాబు ప్రసాద్, సౌదా నాయక్, రేగండ్ల ప్రభాకర్, పల్లి మురళీకృష్ణ, అజయ్ కుమార్, బి ముక్కంటి, జంగం గౌతమ్, పి గణేష్,లింగాల గోపి, ఎస్ కృష్ణవేణి, కె వినిత, ఉపాధ్యాయులు ప్రసాద్, పుల్లయ్య, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## 19 వ రోజుకి చేరిన రిలే నిరాహార దీక్షలు

**ఇక్కడ డ్రైవర్లు, ఇంట్లో కుటుంబాలు ఇంకెన్ని రోజులు పస్తులు**

**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 07(వార్తా ప్రభ ప్రతినిధి):** బూడిద రవాణా టెండర్ రద్దు చేయాలని- స్థానిక లారీ ఓనర్స్ డ్రైవర్స్ కు ఉచితంగా లోడింగ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న పోరాటం 19 వ రోజుకు చేరింది.సుమారు నెల రోజులుగా బూడిద రవాణా లేక ఆదాయం లేక, డ్రైవర్లకు జీతం లేక దీక్షా శిబిరంలో రిలే నిరాహార దీక్ష చేస్తుంటే,ఇళ్లల్లో వారి కుటుంబాలు పస్తులతో దీక్షలు చేస్తున్నారు. లారీల మీద ఆధారపడిన ఎన్నో కుటుంబాల జీవనోపాధి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది? త్వరగా ప్రభుత్వం, యాజమాన్యం స్పందించి వీరికి న్యాయం చేయాలని విజ్ఞప్తి.



# కలంకారి క్లస్టర్ కు మున్సిపల్ భూములు ఇవ్వడం కుదరదు

● ప్రభుత్వమే కొనుగోలు చేసి భూములు కేటాయించాలి ● తేల్చి చెప్పిన కౌన్సిల్ సభ్యులు



**పెడన,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** పట్టణంలో కార్మికులకోసం ఏర్పాటు చేయబోతున్న కలంకారి క్లస్టర్ కు మున్సిపల్ భూములు ఇచ్చేది లేదని కౌన్సిల్ లోని వైసిపి సభ్యులు తేల్చి చెప్పారు. దీనికి సంబంధించిన అంశం ఇటీవల కౌన్సిల్ కు రాగా సభ్యులు తిరస్కరించారు. అనంతరం కలంకారి ఆర్టిజన్ అసోసియేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బొడ్డు వేణుగోపాలరావు సమక్షంలో కలంకారి కార్మికులు వ్యాపారస్తులతోటి సమావేశాన్ని ఏర్పాటు చేసి వైసిపి సభ్యుల నిర్ణయాన్ని తప్పు పట్టారు. ఈ నేపథ్యంలో వైసిపి కౌన్సిల్ సభ్యులు మంగళవారం నాడు స్థానిక వైస్ చైర్మన్ ఛాంబర్ లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వైస్ చైర్మన్ ఖాజా సభ్యులు కటకం ప్రసాద్ గరికముక్కు చంద్రబాబు మెట్ల గోపి ప్రసాద్ మాట్లాడుతూ క్లస్టర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఆ మేరకు భూములను కూడా కొనుగోలు చేసి అందుకోసం కేటాయించాలని అన్నారు. క్లస్టర్ ఏర్పాటుకు తమకు అభ్యంతరం లేదని అన్నారు. దీనికోసం తమను ఎవరు సంప్రదించలేదని కూడా సభ్యులు అన్నారు. వారే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని తమను నిందించటం సరికాదన్నారు. ఆ నలుగురు కౌన్సిలర్లకు ప్రజలు బుద్ధి చెప్పాలని వేణుగోపాలరావు అనడాన్ని ఎద్దేవాచేసారు. వీరంకి నరసింహారావు చేతిలో ఓడిపోయిన విషయాన్ని వేణుగోపాలరావు గుర్తు పెట్టుకోవాలి అన్నారు. తమ నలుగురిని వేణుగోపాలరావు రాబందులని అనటం పట్ల కౌన్సిలర్లు మండిపడ్డారు. ఎవరు రాబందులో పట్టణ ప్రజలకు తెలుసన్నారు. ప్రముఖ కలంకారి వ్యాపారస్తులు బళ్ళ ప్రసాద్ మీద చంద్రబాబు పలు విమర్శలు చేశారు. ఆయన వద్ద పనిచేసే కార్మికుల విషయంలో నిబంధనలు పాటిస్తున్నారా అని ప్రశ్నించారు. వేణుగోపాలరావు వ్యాఖ్యలు బలుపు మాటలుగా కటకం కొట్టిపారేశారు. తమ పదవీ కాలం పూర్తయిన తర్వాత తామేంటో చూపిస్తామని కటకం అన్నారు. వైసిపి అధికారులకు వచ్చిన తర్వాత ఒక అభివృద్ధి పనైనా చేసి చూపించారా అన్న వేణు వ్యాఖ్యలను మెట్ల గోపి తప్పు పట్టారు. ఆయన వార్డులో ఇంటి పక్కన అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మించింది తామేన న్నది ఆయన గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సభ్యులు పిచిక సతీష్ బాబు బాబూలాల్ జయేష్ కోమట్ల అనిల్ చిన్నారావు పాల్గొన్నారు

# రికార్డు స్థాయిలో నియోజకవర్గంలో రూ॥ 2.30 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ..

– గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము



**గుడివాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** పేదల పక్షపాతి సీఎం చంద్రబాబు అని, పేద వర్గాల ఉన్నతికి ఎన్టీఆర్ స్ఫూర్తిని సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) లో నియోజకవర్గ పరిధిలోని 12మంది బాధిత కుటుంబాలకు రూ॥ 6.23లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రాము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే రాములకు ధన్యవాదాలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదవర్గాల సంక్షేమమే సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అనారోగ్య సమస్యలతో కష్టకాలంలో ఉన్న పేదవర్గాలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలిచిందన్నారు. గుడివాడ నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో రెండు కోట్ల 30 లక్షల చెక్కులు ఇప్పటివరకు అందించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన ప్రజల కష్టాలను, ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు చంద్రబాబు తీసుకుంటున్న అనేక చర్యలు విజయవంతమై పేద వర్గాల ఉన్నతికి చేయూతనిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, సర్పంచ్ రాధాకృష్ణ, కడియాల గణేష్, సీతయ్య, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ తపాలా వారోత్సవాలు 2025 సందర్భంగా ఆధార్ క్యాంపులు

● ఈనెల 8, 9 తారీఖులలో శ్రీ చైతన్య ఈ ఎమ్ హై స్కూల్ కైకలూరు నందు, 10, 11 తారీఖులలో జడ్ పి హెచ్ ఎస్ స్కూల్, ముదినేపల్లి నందు అలాగే 13, 14 తారీఖులలో శ్రీ సిద్ధార్థ హై స్కూల్, విసన్నపేట నందు..




**గుడివాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** అక్టోబర్ 6 నుండి 10వ తేదీ వరకు జరిగే జాతీయ తపాలా వారోత్సవాలు 2025లో భాగంగా, తపాలా శాఖ, (గుడివాడ డివిజన్) డివిజన్, ప్రజలకు సౌకర్యవంతమైన ఆధార్ నమోదు (ఎనరోల్ మెంట్) మరియు అప్డేట్ సేవలను అందించడానికి గాను అక్టోబర్ 8 నుండి 14, 2025 వరకు డివిజన్ అంతటా ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు గుడివాడ డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ ముత్యాల శ్రీనివాసు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్యాంపులను వివిధ తపాలా కార్యాలయాలలో మరియు నిర్దేశించిన పాఠశాలలు, నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలతో సహా ఎంపిక చేసిన ప్రజా ప్రదేశాలలో ఏర్పాటు చేస్తారన్నారు. దీనివల్ల పౌరులు తమ నివాసాలకు సమీపంలోనే ఆధార్ సేవలను సులభంగా పొందగలుగుతారు. అంతేకాకుండా, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు డివిజన్లోని (గుర్తించిన ప్రాంతాలలో) మొబైల్ ఆధార్ క్యాంపులు కూడా ఏర్పాటు చేయబడతాయి. ఈ వారం రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో పౌరులందరికీ ఆధార్ నమోదు, జనాభా సంబంధిత మరియు బయోమెట్రిక్ అప్డేట్లు, అలాగే తప్పనిసరి బయోమెట్రిక్ అప్ డేట్ సేవలు అందుబాటులో ఉంటాయి. ఆధార్ నమోదు (ఎన్రోల్మెంట్) సేవలు ఉచితంగా అందించబడతాయి. అలాగే, 5 నుండి 7 సంవత్సరాలు మరియు 15 నుండి 17 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు తప్పనిసరి బయోమెట్రిక్ అప్డేట్లు కూడా ఉచితంగా అందించబడును. అదనంగా, 7 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లల కోసం చేసే తప్పనిసరి బయోమెట్రిక్ అప్ డేట్1 లకు అప్ డేట్ సంబంధించి, అక్టోబరు 01 నుండి సెప్టెంబర్ 30 2026 వరకు ఒక సంవత్సరం పాటు రుసుములను మినహాయించినట్లు తెలిపారు. ఇది మాత్రమే కాకుండా, ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తపాలా శాఖ ఆర్థిక చేరికను ప్రోత్సహించేందుకు పోస్ట్ ఆఫీస్ పొదుపు బ్యాంక్ ఖాతాలు, పది సంవత్సరాల లోపు ఆడపిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు మరియు మగ పిల్లల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలను తెరుచుకొనే వెసులుబాటు కూడా కల్పిస్తుంది. తపాలా శాఖ సాధారణ ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు మరియు యువతకు, ఈ క్యాంపుల ద్వారా అందుబాటులో ఉన్న ఆధార్ మరియు ఆర్థిక సేవలను వినియోగించుకుని లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేసారు.

**ఆధార్ క్యాంప్ నిర్వహించు స్కూల్ వివరములు :** ఈనెల 8, 9 తారీఖులలో శ్రీ చైతన్య ఈ ఎమ్ హై స్కూల్ కైకలూరు నందు, 10, 11 తారీఖులలో జడ్ పి హెచ్ ఎస్ స్కూల్, ముదినేపల్లి నందు అలాగే 13, 14 తారీఖులలో శ్రీ సిద్ధార్థ హై స్కూల్, విసన్నపేట నందు ఉదయం 8 గం॥ల నుండి మధ్యాహ్నం 2 గం॥ల వరకు మరియు మధ్యాహ్నం 2 గం॥ల నుండి రాత్రి 8 గం॥ల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# దీపావళి సామాన్లు విక్రయాలలో భద్రతా చర్యలు పాటించాలి

–రెవెన్యూ డివిజనల్ అధికారి: ఎస్. మల్లిబాబు సమీక్ష



**కాకినాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** రెవెన్యూ డివిజనల్ అధికారి, కాకినాడ ఎస్. మల్లి బాబు అధ్యక్షతన 20వ తేదీన జరుగనున్న దీపావళి పండుగ సందర్భముగా తాత్కాలిక బాణాసంచా తయారీదారులు, అమ్మకందారులుతో సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశములో రెవిన్యూ,పోలీసు, మున్సిపల్,అగ్నిమాపక, విద్యుత్ శాఖ,వాణిజ్య పన్నులు అధికారులు, బాణాసంచా తయారీదారులు, విక్రయదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.డి.ఒ. ఎస్. మల్లిబాబు మాట్లాడుతూ భద్రతాపరంగా రక్షణ చర్యలు చేపట్టాలని తాత్కాలిక బాణాసంచా అమ్మకందార్లు నిర్దేశించిన పరిమాణము ప్రకారం మాత్రమే పిలుడు పదార్థములను విక్రయ కేంద్రములో ఉంచవలెను అని అంతకంటే ఎక్కువగా నిల్వ ఉంచినచో మూర్ఖులు అని బాణాసంచా విక్రయ కేంద్రములో చెక్క లేదా ఆస్బెస్టాస్ తో చేసిన షెడ్స్ ఉండాలి అని, తాత్కాలి బాణా సందా అమ్మకందార్లు నందు ఎలక్ట్రికల్ వైర్లు ఇన్సులేట్ చేసినవి పైపుల ద్వారా ఏర్పాటు చేసి,ఎటువంటి స్పార్క్ లు ఏర్పడకుండా క్వాలిఫైడ్ ఎలక్ట్రిషియన్ ద్వారా వైరింగ్ చేయించవలెనని, తాత్కాలిక బాణా సందా అమ్మకందార్లు సదరు ప్రదేశములో ఫస్ట్ ఎయిడ్, ఫైర్ ఫైటింగ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని, వ్యాపార ప్రదేశము వద్ద సంబంధిత ప్లాన్ ఫ్లెక్సీ ను, పొగ త్రాగుట నిషేదించి పొగ త్రాగరాదని బోర్డులు ఉండాలని మందుగుండు సామాగ్రి ట్రాన్స్-పోర్టు అమ్మకాల సమయంలో ప్రమాదాలు జరగకుండా, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు పాటించాలని, అనుకోని పరిస్థితులలో ప్రమాదాలు జరిగినట్టయితే, ప్రభుత్వం వారు తీసుకొను క్రిమినల్, సివిల్ చర్యలకు తయారీదారులు బాధ్యత వహించాలని తెలియచేసియున్నారు. ముఖ్యముగా లైసెన్స్ పొందిన తరువాత మాత్రమే దీపావళి సామాగ్రి నిల్వ ఉంచాలని, లైసెన్స్ పొందకుండా నిల్వ ఉంచినట్లయితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించి యున్నారు. అదే విధంగా తయారీ కేంద్రంలలో,అమ్మకం జరుపు బాణా సంచా కేంద్రములలో సిబ్బంది సమాచారం ఖచ్చితంగా తెలియపరచవలెనని వృద్ధులు, వికలాంగులు, బాలలు,బాణా సంచా తయారీ కేంద్రాలలో ఉండకుండా చూడవలెనని ప్రతీ కార్మికునికి ఇన్స్యూరెన్స్ చేయించాలని ఆదేశించియున్నారు. సమావేశంలో తహశీల్దార్లు,పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, డివిజనల్ ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పృధ్వీ చరణ్, వాణిజ్య పన్నులు,విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పోషక తోటల పెంపకం పై శిక్షణ కార్యక్రమం



**పెనుగంచిప్రోలు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** డాక్టర్. కే.ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్. ఎం. రవి కిషోర్ ఆధ్వర్యంలో,డాక్టర్. ఆర్. ప్రభావతి పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పోషక పెరటి తోటల పెంపకం ఆవశ్యకతపై శిక్షణ కార్యక్రమం మంగళవారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవీకే, గరికపాడు డాక్టర్ ప్రభావతి (గృహ విజ్ఞాన శాస్త్రవేత్త) మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఆరోగ్య పరిస్థితులను బట్టి పోషక పెరటి తోటల పెంపకం అనేది ప్రతి ఒక్కరు చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అంతేకాకుండా మార్కెట్లో దొరికే కూరగాయలన్నీ క్రిమిసంహారిక మందులు వాడి పెంచినవి కాబట్టి వాటి మన పర్యావరణాన్ని మరియు మనుషులు జంతువుల పై తీవ్రమైన ప్రభావం ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు తమ కుటుంబాలకు కావలసిన కాయగూరలను పోషక పెరటి తోటలను సేంద్రియ పద్ధతిలో వారి ఇంటి వద్దనే పండించుకోవడం ద్వారా సాధ్యపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడి సిబ్బంది మరియు గ్రామీణ మహిళలు పాల్గొన్నారు.

# ఉచిత శిక్షణ కార్యక్రమం


**గుడివాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** స్థానిక కే. బి. ఆర్. గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న స్కిల్ హబ్ లో ఫ్రంట్ ఆఫీస్ అసిస్టెంట్ అనే కోర్సును రెండు నెలలపాటు ఉచిత శిక్షణా తరగతులు అందిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాధికారి డా. పి.నరేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్ లో జాయిన్ అవ్వడానికి విద్యార్హత పదవ తరగతి / ఆపైన ఉండాలి. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు ఉపయోగించుకోవాలని ఐటిఐ ప్రిన్సిపాల్ / కన్వీనర్ ఓ. మంజులా దేవి పేర్కొన్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్లు జరుగుచున్నవని.. సందేహాల నివృత్తి కోసం 9848819682, 9666654641 నెంబర్లను సంప్రదించవచ్చునన్నారు.

# రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు




**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం కానుమోలు గ్రామంలోరాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా చిత్రపటానికిపూలమాలవేసి ఘనంగానివాళులర్పించారు. ఈసందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్ మాట్లాడుతూ రామాయణ కావ్యాన్ని రచించడం ద్వారా కుటుంబం జీవన విలువలతో పాటు సమాజ శాంతికి బాటలు వేసిన ఆది కవి వాల్మీకి బోయ రత్నాకరుడు మహర్షి వాల్మీకిగా మారారు. నేటి సమాజానికి ఆయన బోధనలు ఆచరణీయం వారి సూక్తులను స్మరించుకుందాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం 350 మంది భక్తులకు అన్నదాన వితరణ





**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సందర్భంగా 350 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి హనుమాన్ జంక్షన్ కు చెందిన కాళ్ల మల్లికార్జునరావు రాధిక, సహకరించారు. ఈ అన్న ప్రసాదవితరణకు సహకరించిన కుటుంబ సభ్యులు సంబంగి నాగేశ్వరరావు, నాగవేణమ్మ దంపతులు పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం దేవాలయ పాలకమండలి చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు దాతలను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈ ఓ పితాని తారకేశ్వరరావు ధర్మకర్తల మండలిసభ్యులు,ఆలయ సిబ్బంది అర్చకులు సేవా బృందం వారు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ నుంచి అంగన్వాడీ కార్యకర్తలను మినహాయించాలి-సిహెచ్ సుధాకర్



**మైలవరం,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** పెన్షన్ పంపిణీ నుంచి అంగన్వాడీ కార్యకర్తలను మినహాయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి సుధాకర్ మంగళవారం స్థానిక ఎంపీడీవో పి.అనురాధ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాలంటరీ వ్యవస్థను తొలగించిన దగ్గర నుంచి పెన్షన్ పంపిణీ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలతో నే పంపిణీ చేయిస్తున్నారని అన్నారు.పెన్షన్ పంపిణీలో అంగన్వాడీ వర్కర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదన్నారు. అంగన్వాడి సెంటర్లలో బాలింతలకు,పిల్లలకు ఇవ్వవలసిన పోషక ఆహారాన్ని సకాలంలో ఇవ్వలేకపోతున్నారని పేర్కొన్నారు. తక్షణమే అంగన్వాడీ కార్యకర్తలను పెన్షన్ పంపిణీ నుంచి మినహాయించాలని లేనిపక్షంలో పనులు బహిష్కరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మైలవరం ప్రాజెక్ట్ కార్యదర్శి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని, హెడ్ మాస్టర్ నాగమల్లేశ్వరరావులకు ఉపాధ్యాయ దినోత్సవ గౌరవ పురస్కారాలు





**గుడివాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు, విద్యావికాస్ హైస్కూల్ హెడ్ మాస్టర్ మాజీ యమ్. ఇ. ఓ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గౌరవ పూరస్కారం పొందారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పామర్రు ఎ. యన్. యమ్ స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ డెమోక్రాటిక్ వారు ఏర్పాటు చేసిన గురుదేవోభవ కార్యక్రమం లో పామర్రు నియోజకవర్గం ఎమ్. ఎల్. ఏ వర్ల కుమార్ రాజా చే విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు కి సన్మానం జరుపబడినది. అలాగే అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ముదినేపల్లి గ్రామ ప్రముఖ వైద్యులు డాక్టర్ అంబుల మనోజ్ ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమం లో అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి చే మాజీ యమ్. ఈ. ఓ ప్రస్తుత విద్యావికాస్ హైస్కూల్ హెడ్ మాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు కి సన్మానం గావించబడినది. విద్యావికాస్ డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మరియు హెడ్మాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గౌరవ పురస్కారం పొందిన సందర్భంగా విద్యావికాస్ ఉపాధ్యాయులు, చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు హృదయపూర్వక అభినందనలు తెలియజేసారు.

# మెడికవర్ లో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ



**కాకినాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** అక్టోబర్ నెల ను బ్రెస్టు క్యాన్సర్ అవగాహనా నెలగా పేర్కొంటూ మహిళలకు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ని మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ వైద్య బృందం ఆవిష్కరించారు. ఈ అవగాహనా కార్యక్రమంలో డా. ప్రషోబ్ కుమార్,సర్జికల్ అంకాలోజిస్టు, మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ మహిళలలో అత్యధికంగా కనిపించే క్యాన్సర్లలో ఒకటిగా ఉంది. భారత్‌లో ప్రతి నాలుగు నిమిషాలకు ఒక మహిళకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ అవుతుంది అని, ప్రతి పదమూడు నిమిషాలకు ఒకరు దీని కారణంగా మరణిస్తున్నారు అని, 50% కంటే ఎక్కువ కేసులు 50 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గల మహిళల్లోనే సంభవిస్తున్నాయి అని అని తెలియచేశారు, ఇది యువతులలో ఆరోగ్య సంబంధమైన ముప్పును చూపిస్తుంది."రొమ్ము క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తిస్తే, అధిక సంఖ్యలో వ్యాధిగ్రస్తులకు విజయవంతంగా చికిత్స చేయవచ్చు. ఈ రొమ్ము క్యాన్సర్ సమస్యను అధిగమించడంలో అవగాహన, స్క్రీనింగ్ అత్యంత ముఖ్యమైనది అని తెలిపారు. డా పృథ్వీ రాజ్, రేడియేషన్ ఆంకాలజిస్టు మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల్లో అత్యధికంగా నమోదవుతున్న క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్. ఈ వ్యాధి తొలిదశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు అని పేర్కొన్నారు. రొమ్ములో గడ్డలు, చర్మం కఠినంగా మారడం, రొమ్ము ఆకారం లేదా పరిమాణం మారడం, యోని, చను మొనల నుండి ద్రవాలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే క్యాన్సర్ వైద్య నిపుణులను సంప్రదించవలెను.వైద్యులు సూచించినట్లుగా, 35 ఏళ్ల పైబడిన మహిళలు ప్రతి సంవత్సరం రొమ్ము స్కానింగ్ చేయించుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారం, వ్యాయామం, మరియు నిర్దేశిత వైద్య పరీక్షలతో రొమ్ము క్యాన్సర్‌ను నివారించవచ్చు అని అన్నారు. మెడికవర్ హాస్పటల్స్ కాకినాడ, సెంటర్ హెడ్ శుభకర రావు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా మహిళల్లో ఎక్కువగా కనిపించే క్యాన్సర్‌లలో ఒకటి. ఇది రొమ్ము కణజాలంలో మార్పుల వల్ల ఏర్పడుతుంది. ప్రారంభ దశల్లో గుర్తిస్తే చికిత్స పూర్తిగా సాధ్యమవుతుంది.రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తిస్తే 90% వరకు చికిత్స సాధ్యమవుతుంది. కాబట్టి ప్రతి మహిళ కూడా నిర్దేశిత పరీక్షలు చేయించుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని తెలిపారు. అక్టోబర్ బ్రెస్ట్ కాన్సర్ అవగాహనా మాసంగా గుర్తుంచిన సందర్భముగా మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ వారు మహిళలు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ ప్యాకేజీ నందు బ్రెస్ట్ ఆల్ట్రాసౌండ్ స్కానింగ్, పాప్ స్మిర్ , సీబీపీ ,క్యాన్సర్ వైద్య నిపుణుల కన్సల్టేషన్ ను ఉచితంగా అందిస్తున్నారు అని తెలిపారు.మెడికవర్ హాస్పిటల్స్ కాకినాడ వారు అందిస్తున్న ఈ ఉచిత కాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని తెలియచేశారు.

# కలెక్టరేట్‌లో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు




**విజయవాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** మహర్షి వాల్మీకి జీవితం.. ఆయన సమాజానికి అందించిన రామాయణ మహా కావ్యం గొప్ప స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మహర్షి వాల్మీకి జయంతి మహోత్సవం మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాల్మీకి.. మహామునిగా, కవిగా, మహర్షిగా తన జీవితాన్ని మలుచుకోవడమే కాకుండా ఆత్మీయమైన, అద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని ఈ సమాజానికి అందించడం ద్వారా గొప్ప సందేశాన్ని అందించారన్నారు. మనిషి సంకల్పిస్తే ఏదైనా సాధించగలమని వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. మహనీయుల స్ఫూర్తి పథాన్ని భావితరాలకు అందించాలనే గొప్ప లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# మైలవరం ప్రభుత్వ కళాశాలలో యూనివర్సిటీ ఫెన్సింగ్ పోటీలు






**మైలవరం,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఫెన్సింగ్ పోటీలను బుధవారం నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిధి లోని వివిధ డిగ్రీ కళాశాలల నుంచి బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో సిద్ధార్థ మహిళా కళాశాల విజయవాడ వైవిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల కైకలూరు వి కె ఆర్ కళాశాల,కృష్ణ యూనివర్సిటీ కళాశాల మచిలీపట్నం లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ కళాశాల మైలవరం నుంచి సుమారు 60 మంది క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలు నాకౌట్ కం లీగ్ పద్ధతి లో నిర్వహించనున్నారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్ల రవి ప్రారంభించారు ఈ టోర్నమెంట్ కు సెలక్షన్ కమిటీగా శివ కుమార్ కైకలూరు,గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ నుంచి లక్ష్మణ్, స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ నుంచి సభ్యులుగా ఉన్నారు. మొదటి రోజు ఈ పోటీలు ఉత్సాహంగా పోటాపోటీగా జరిగాయని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నే స్వామి తెలియజేశారు. ఈ పోటీల అనంతరం కృష్ణ యూనివర్సిటీ బాల బాలికల జట్టును ఎంపిక చేయటం జరుగుతుందని, తద్వారా కృష్ణ యూనివర్సిటీ జట్టు ఆల్ ఇండియా పోటీలకు వెళుతుందని ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇల్ల రవి వెల్లడించారు.

# వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి

**తిరుపతి,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** వాల్మీకి మహర్షి పుట్టినరోజు సందర్భంగా ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు వైద్యులకు ,వైద్య సిబ్బందికి ఇది మన హిందూ సంప్రదాయంలో ఒక ముఖ్యమైన కార్యక్రమంగా భావించి అందరూ తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని." అలానే, మహర్షి వాల్మీకి రచించిన రామాయణం, సుందరకాండ, మరియు పుష్పక విమానం గురించి ప్రసంగించారు. భారతీయ సంస్కృతికి మూలస్తంభంగా నిలిచిన గ్రంథమని కొనియాడారు. వాల్మీకి మహర్షి మొట్టమొదటి శ్లోకాన్ని అందించిన ఆదికవి అని, తాను ఎదుర్కొన్న ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా తపస్సు ద్వారా మహర్షిగా నిలిచిన మహనీయుడని వివరించారు. వైద్యులు, వైద్య సిబ్బంది కూడా,వాల్మీకి స్ఫూర్తితో తమ లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని, ఆయన జీవితం ఒక మార్గదర్శకంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు,



డాక్టర్ బిఎస్ఎన్ మూర్తి, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శివ కళ, డాక్టర్ శశికళ, డాక్టర్ కృష్ణవేణి, పరిపాలన అధికారి పద్మజ, ఆఫీస్ మేనేజర్ రేణుక, గాయత్రి, వెంకటేశ్వర్లు, మురళి, పిడి శరవన్, మరియు ఎస్వీ వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్, సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ జాతీయ స్థాయి ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ లో నల్లమిల్లి శేషు రిషిత్ రెడ్డికి కాంస్య పతకం






**కాకినాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** సిబిఎస్ఇ నేషనల్ ఫెన్సింగ్ ఛాంపియన్ షిప్ 2025-26 మొట్టమొదటి సారిగా రుద్రపూర్, ఉత్తరాఖండ్లో సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 3వ తారీఖు నిర్వహించింది ఇందులో జూనియర్ మెన్స్ విభాగంలో జూనియర్ ఉమెన్స్ విభాగంలో సబ్ జూనియర్ మెన్స్ విభాగంలో సబ్ జూనియర్ ఉమెన్స్ 1400 మంది పాల్గొన్నారు. దీనికి ముఖ్య అతిధులుగా ఉత్తరాఖండ్ స్పోర్ట్స్ మినిష్టర్ రేఖా ఆర్యా , జాతీయ ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహతా విచ్చేసారు. సబ్ జూనియర్ మెన్స్ %ఖుఎవతీ% విభాగంలో జాతీయ స్థాయిలో లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్, కాకినాడ మాస్టర్ నల్లమిల్లి శేషు రిషిత్ రెడ్డి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకంను కైవసం చేసుకోవడం జరిగింది. శేషు రిషిత్ రెడ్డి మొదటి రెండు స్థానాలకు గట్టి పోటీని ఇవ్వడం జరిగింది. రెండవ స్థానానికి కేవలం 1 మార్కు తేడాతో 3 స్థానాన్ని కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీవ్ మెహతా మాట్లాడుతూ సిసిఎస్ ఇ జాతీయ స్థాయి ఫెన్సింగ్ లో మొట్టమొదటి సారిగా ఆంధ్రా నుంచి మంచి పోటీ ఇవ్వడం జరిగిందన్నారు. కాంస్య పతకం గెలుచుకున్న శేషు రిషిత్ రెడ్డిని అభినందించి ఆంధ్ర రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు కొనియాడారు. అంతేకాకుండా ఆంధ్రరాష్ట్రం పేరు ఒలింపిక్స్ లో కూడా నిలిచేలా చేయాలని మరింత తర్ఫీదు పొందాలని తెలిపారు. ఈ సందర్భంగా ట్రైనర్ సతీష్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. ఆదిత్య విద్యా సంస్థల అధినేత డా.నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంస్య పతకమును కైవసం చేసుకున్న శేషురిషిత్ రెడ్డిని అభినందించారు. లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ అధినేత డా. సుగుణా రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. లక్ష్యా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ వందనా బొహరా,ట్రైనర్ సతీష్,బేబిరెడ్డి, లక్ష్యా స్కూల్ ను జాతీయ స్థాయిలో నిలబెట్టినందుకు కొనియాడారు.

# డొక్కా సీతమ్మ స్ఫూర్తితో విజయ కుమారి అన్నదాన కార్యక్రమం



**విజయవాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** డొక్కా సీతమ్మ గారి చారిటబుల్ ట్రస్ట్ అన్నదాన కార్యక్రమం జరిగింది. వచ్చిన వారికి లేదనుకుంటా ఎంతో ప్రేమతో ఆప్యాయతగా వడ్డించిన ఆ డొక్కా సీతమ్మ గారిని స్ఫూర్తిగా తీసుకొని జనసేన నాయకురాలు విజయ కుమారి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఇంత బాగా జరగడానికి తనకు తోడుగా ఉన్న దాతలకి, తన తోటి మహిళా మణులు సంసాని విజయలక్ష్మి, చెన్నూరు రాణి,దుర్గ, ప్రశాంతి, కావ్య, రాజి వారికి తన హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటున్నా అని డొక్కా సీతమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకరాలు అవుటుపల్లి విజయ కుమారి తెలియచేశారు

# పవన్ కల్యాణ్ సూచన మేరకు ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కొండలమ్మను దర్శించుకున్న న్యాయ సేవాధికార కార్యదర్శి...



**గుడ్లవల్లేరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని కష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకష్ణయ్య మంగళవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థాన ఈఓ ఆకుల కొండలరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు ఆలయ మర్యాదలతో సాదరంగా స్వాగతం పలికి సన్మానించి అమ్మవారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత వారి పేరిట అమ్మవారికి వేద పండితులు ప్రత్యేక పూజలను ఒనరించారు.


# సైబర్ నేరాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన....



**గుడ్లవల్లేరు,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** సైబర్ నేరాల నియంత్రణపై గుడ్లవల్లేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ అవగాహనా కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఉత్తర్వులు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన చెప్పారు. సైబర్ సెక్యూరిటీ నేరాల తీరును వివరిస్తూ వీడియోలు స్క్రీన్‌పై విద్యార్థులకు చూపించారు. అలాగే మహిళల భద్రత, రహదారి భద్రత నియమాలనుకూడా వివరించారు.

# లాయర్ పజ్జూరు రామకృష్ణ మృతికి సంతాపం

**మైలవరం,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** సీనియర్ లాయర్ జి. కొండూరు గ్రామానికి చెందిన పజ్జూరు రామకృష్ణ మృతికి మైలవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం సంతాపం ప్రకటించారు. మైలవరం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది,మాజీ అధ్యక్షులు మాజీ ఏజీపీ గా బాధ్యతలు నిర్వహించిన పజ్జూరు రామకృష్ణ అనారోగ్యం కారణంగా మంగళవారం తెల్లవారుజామున మృతి చెందారు. బార్ అసోసియేషన్ న్యాయవాదులు మంగళవారం ఉదయం రామకృష్ణ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. మైలవరం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామకృష్ణ సంతాప సభ నిర్వహించారు. జడ్జి.ఎం.శైలజ సంతాప సభలో పాల్గొని పజ్జూరు రామకృష్ణకు నివాళులు అర్పించారు. తొలుత పజ్జూరు రామకృష్ణ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు పూలమాల వేయగా, సీనియర్ న్యాయవాదులు పీవీ శేషగిరిరావు, ఎస్.వి.కె.సత్యనారాయణరావు, బుద్ధవరపు వెంకటరావు,వీటి కిషోర్, మైలవరం కోర్టు ఏ జి పి ఏడీ ప్రసాద్,



మాదు ఆంజనేయులు,ఓర్సు శ్రీనివాసరావు,ముల్లంగి రవికుమార్, పివి సాంబశివరావు,ఎం.శరత్ బాబు,బి.దినేష్,ఎం తనూజ్ తదితరులు సంతాప సభలో పాల్గొన్నారు.

# యానాం ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ గళం

● ఓటు చోరీకి వ్యతిరేకంగా గడ్డి చోడ బారి కాండిల్ ర్యాలీ పాల్గొన్న ఎపిసిసి ఓబిసి స్టేట్ చైర్మన్ శౌంరి నాగరాజు



**విజయవాడ,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** పాండిచ్చేరి ఎంపీ మాజీ ముఖ్యమంత్రి వి వైద్యలింగం ఆహ్వానం మేరకు ఆంధ్రప్రదేశ్ పీసీసీ ఓబీసీ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శౌంరి నాగరాజు యానాం పర్యటనలో మంగళవారం పాల్గొన్నారు. దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో యానాం ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా వరద ముప్పు ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఎదుర్కొంటున్న కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వైథిలింగం నాగరాజు స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమావేశమై ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనే దిశగా చర్చించారు. ప్రజల హక్కులు సామాజిక న్యాయం, అభివృద్ధి కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని యానాం ప్రజల ఎదుర్కొంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజా స్వరం కాంగ్రెస్ ద్వారానే వినిపించగలమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా యానాం కాంగ్రెస్ కార్యాలయం నుండి మీటింగ్ హాల్ వరకు ఓటు చోరీకి వ్యతిరేకంగా గడ్డి చోడ కాండిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో వందలాది మంది కార్యకర్తలు యువత మహిళలు పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ మద్దతు తెలిపారు. "దేశ ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది. ఓటు హక్కు పవిత్రమైనది %-% దానిని చోరీ చేసే శక్తులపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా పోరాడుతుంది అని శౌంరి నాగరాజు పేర్కొన్నారు. నాగరాజు మాట్లాడుతూ "యానాం అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని వైద్యలింగం ఎంతో అనుభవజ్ఞుడైన నాయకుడు. ఆయన నాయకత్వంలో యానాం మరింత అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని విశ్వసిస్తున్నాము. రాహుల్ గాంధీ ఆలోచనలు, ప్రజల పట్ల ప్రేమ, యువత పట్ల నమ్మకం యానాం భవిష్యత్తుకు బలమైన మార్గదర్శకం అవుతుంది," అన్నారు. అదేవిధంగా, ప్రస్తుతం ప్రజలకు ఎదురవుతున్న ధరల పెరుగుదల, నిరుద్యోగం, సామాజిక అసమానత వంటి సమస్యలపై కేంద్ర ప్రభుత్వం మరియు స్థానిక పరిపాలన విఫలమైందని మండిపడ్డారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని, ప్రజల మధ్యకు వెళ్లి వారి విన్నపాలను వినిపిస్తూ, తగిన చర్యలు తీసుకునే దిశగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. అంతిమంగా, కాంగ్రెస్ పార్టీ వైద్యలింగం నాయకత్వంలో యానాం ప్రాంత అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, పార్టీ కార్యకర్తలు ప్రజలతో కలసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తారని తెలిపారు.

# లక్షా యాభై వేల పాడి రైతులకు దక్కిన గౌరవం ఈ అవార్డ్

## - చైర్మన్ చలసాని ఆంజనేయులు




**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 7 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'స్వచ్ఛాంధ్ర అవార్డు ను కృష్ణా మిల్క్ యూనియన్ కు ప్రకటించనందుకు గాను మంగళవారం సాయంత్రం కృష్ణా మిల్క్ యూనియన్ ప్రాజెక్ట్ కామధేను వీరవల్లి ఆవరణలో కేక్ కట్ చేసి సమితి అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో వేడుకలు జరిపారు. "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' లక్ష్య సాధనలో భాగంగా ఉత్తమ పనితీరు కనబరిచిన సంస్థలు, వ్యక్తులకు కు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన 'స్వచ్ఛాంధ్ర అవార్డుల' ను ప్రకటించిగా, కృష్ణా మిల్క్ యూనియన్ "బెస్ట్ స్వచ్ఛ ఇండస్ట్రీ" భారీ పరిశ్రమల కేటగిరి లో మొదటి ర్యాంకు సాధించి ఈ అవార్డును తుమ్మలపల్లి కళాక్షేత్రంలో సోమవారం ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయిడు చేతుల మీదగా అందుకోవడం చాలా గర్వకారణంగా ఉందని కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. మొత్తం ఈ కేటగిరి లో మూడు అవార్డులను ప్రభుత్వం ప్రకటించింది. మిగిలిన రెండు అవార్డులను పొందిన సంస్థలు బహుళజాతి సంస్థలు కాగా, ఈ విభాగంలో గౌరవప్రదమైన ఈ అవార్డు అందుకున్న ఏకైక ఆంధ్రప్రదేశ్ సహకార సమితి కృష్ణా మిల్క్ యూనియన్ కావడం మాకు ఎంతో గర్వకారణం గా ఉందని, ఈ గౌరవం లక్షాయాభై వేల పాడి రైతు కుటుంబాలకు దక్కిన గౌరవం అని ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు. ప్రాజెక్ట్ కామధేను ప్లాంట్, వీరవల్లి ఫ్యాక్టరీ ని డిసెంబర్ 2023 ప్రారంభించిగా,నాటి నుండి నేటి వరకు సమితి విశాలమైన తమ ప్రాంగణంలో స్వచ్ఛతకు, పరిశుభ్రతకు, పచ్చదనానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర ప్రజలకు నిరంతరం పుష్టికరమైన, శ్రేష్టమైన పాలు మరియు పాల పదార్ధములు సరఫరా చేస్తూ ప్రగతి పథంలో సాగుతోందని తెలిపారు. ఈ అవార్డు రావటానికి విశేష కృషి చేసిన సమితి పాలకవర్గమునకు, సమితి అధికారులు, సిబ్బందికి, మరియు సమితికి వెన్ను దన్నుగా నిలిస్తున్న సంఘ అధ్యక్షులకు, పాడి రైతులకు ఈ సందర్భముగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనల మేరకు ప్రతి నెల మూడో శనివారం "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" లో భాగంగా స్వచ్ఛతకు, పరిశుభ్రతకు, పచ్చదనానికి ప్రా దాన్యతను ఇస్తూ సమితి ఫ్యాక్టరీ ప్రాంగణాలలో, బీఎంసీ ప్రాంగణాల్లో మరియు పాల కేంద్రాల ప్రాంగణాలను వివిధ కార్యక్రమములు చేపడతామని ప్రతిజ్ఞ చేశారు. ప్రాజెక్ట్ కామధేనును అన్ని విధాలా గుర్తించి ఈ అవార్డు అందజేసినందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, మంత్రివర్యులు నారాలోకేష్ కి, కింజరాపు అచ్చంనాయుడు కి, మంత్రి పొంగునూరు నారాయణ కి, కొలుసు పార్థ సారధికి, స్వచ ఆంధ్ర మిషన్ చైర్మన్ పట్టాభి కి కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వారు కొన్ని వందల కంపెనీలను పరీక్షించి, పర్యవేక్షించగా కృష్ణా మిల్క్ యూనియన్ కు మొదటి స్థానం దక్కడం గర్వకారణం అని, ఈ అవార్డు దక్కుటకు కృషి చేసిన కృష్ణా మిల్క్ యూనియన్ కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే ,పాలకవర్గ సభ్యులు డాక్టర్ దాసరి వెంకట బాలవర్ధనరావు పాల్గొన్నారు.

# 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో పాల్గొననున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**అమరావతి, అక్టోబరు 7 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు బార్బడోస్‌లో జరగనున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు (సిపిసి)లో పాల్గొంటారు. 2025 అక్టోబర్ 7 నుండి 10వ తేదీ వరకు ఈ సదస్సు జరగనుంది. ఈ సదస్సులో పాల్గొనేందుకు ఆయన ఈరోజు లండన్ నుండి బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌కు బయలుదేరి వెళ్లారు. కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) ఆంధ్రప్రదేశ్ శాఖ తరపున ఆయన ప్రతినిధిగా హాజరవుతున్నారు. స్పీకర్ గారు వెంట శాసనసభ సెక్రటరీ జనరల్ శ్రీ ప్రసన్న కుమార్ సూర్యదేవర గారు కూడా ఉన్నారు. కామన్వెల్త్ దేశాలలోని శాసనసభల సభాధ్యక్షులు తమ అనుభవాలను పంచుకోవడానికి, ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి మరియు ఆధునిక శాసనసభలు ఎదుర్కొంటున్న కీలక సమస్యలను చర్చించడానికి ఈ సదస్సు ఒక ప్రపంచ వేదికను అందిస్తుంది. 68వ సిపిసి సదస్సుకు బార్బడోస్ పార్లమెంట్ మరియు సిపిఏ బార్బడోస్ శాఖ ఆతిథ్యం ఇస్తున్నాయి. కామన్వెల్త్ పార్లమెంటేరియన్ల అతిపెద్ద సమావేశంగా సిపిసికి పేరుంది. ఈ సదస్సుకు కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సిపిఏ) సభ్య దేశాల నుండి స్పీకర్లు, సభాధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు మరియు పార్లమెంటరీ సిబ్బంది హాజరవుతారు. జాతీయ, రాష్ట్ర, ప్రాంతీయ మరియు ప్రాదేశిక శాసనసభలను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఏకైక పార్లమెంటరీ సంఘం సిపిఏ. సిపిఏ సభ్యత్వంలో దాదాపు 180 పార్లమెంట్లు మరియు శాసనసభలు ఉన్నాయి. భారత బృందానికి లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా నాయకత్వం వహిస్తారు. ఈ పర్యటన సందర్భంగా స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ శాసనసభ తరపున 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సు మరియు సిపిఏ జనరల్ అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహించడం మాకు చాలా సంతోషంగా ఉంది. సిపిఏ వార్షిక సదస్సు కామన్వెల్త్ పార్లమెంట్‌లలోని సహచరులతో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి మరియు నేర్చుకోవడానికి సభ్యులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది. ఈ అనుభవం ఆంధ్రప్రదేశ్ శాసనసభ పనితీరును మరింత మెరుగుపరచడంలో సహాయపడుతుందని నేను ఆశిస్తున్నాను," అని అన్నారు. 'ది కామన్వెల్త్: ఎ గ్లోబల్ పార్టనర్' అనే ప్రధాన ఇతివృత్తంతో 68వ సిపిసి సదస్సు జరగనుంది. 'ప్రజాస్వామ్యానికి మద్దతుగా పార్లమెంట్‌లను బలోపేతం చేయడం', 'పార్లమెంట్‌లను మార్చేందుకు సాంకేతికత మరియు కృత్రిమ మేధ (AI)ను ఉపయోగించడం', 'ప్రపంచ ఆరోగ్యంపై వాతావరణ మార్పుల ప్రభావాన్ని పరిశీలించడం' మరియు 'శాసనసభలపై విశ్వాసం పెంచడం' వంటి అనేక అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తారు. ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రతినిధిగా శ్రీ అయ్యన్నపాత్రుడు గారు 'ప్రజాస్వామ్యానికి మద్దతుగా మన సంస్థలను బలోపేతం చేయడం', 'ప్రజాస్వామ్యంలో విశ్వాసం మరియు పారదర్శకతను పెంచడం: పార్లమెంట్‌లు మరియు ఎన్నికలలో ఆర్థిక పారదర్శకత' మరియు 'జాతీయ పార్లమెంట్‌లు వర్సెస్ ప్రాంతీయ, ప్రాదేశిక మరియు బదిలీ చేయబడిన శాసనసభలు: అధికారాల విభజనను రక్షించడం మరియు పరిరక్షించడం' అనే అంశాలపై జరిగే వర్క్‌షాప్‌లలో పాల్గొంటారు. ఈ సదస్సు సందర్భంగా జరిగే 59వ 'సొసైటీ ఆఫ్ క్లర్క్స్-ఎట్-ది-టేబుల్' (SOCATT) సమావేశంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ సెక్రటరీ జనరల్ శ్రీ ప్రసన్న కుమార్ సూర్యదేవర పాల్గొంటారు. సదస్సులో భాగంగా కామన్వెల్త్ ఉమెన్ పార్లమెంటేరియన్స్ (CWP) మరియు కామన్వెల్త్ పార్లమెంటేరియన్స్ విత్ డిజేబిలిటీస్ (CPwD) చైర్‌పర్సన్‌లు, CPA కోశాధికారి మరియు CPA వైస్-ప్రెసిడెంట్ వంటి పలు పదవులకు ఎన్నికలు కూడా జరుగుతాయి.



Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188